# 18 సూర్య

www.suryaa.com

వ వసంతంలోకి ...

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 30 నవంబర్ 2024 పేజీలు : 15


## సమగ్ర ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్ర వారం కలెక్టరేట్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో సమగ్ర ఇంటింటి మిగతా 3లో

# జెండాలు మోసేందుకేనా..




## పార్టీని నడిపేందుకు మేం పనికిరామా..?

- మొయినాబాద్ బీఆర్ఎస్‌లో బీసీ నేతల ఆవేదన
- అగ్రవర్ణ నేత దొరకక అధ్యక్ష పదవి ఆపే ఉంచుతారా.?
- మాకివ్వండని అడిగితే... కులాల ప్రస్తావన తేవద్దంటున్న ఓ సీనియర్ నాయకుడు
- బీసీలకు ఇచ్చే ఇష్టం లేకే సాగదీస్తున్నారంటూ విమర్శ
- స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీకి పెద్ద దిక్కు కరువు
- పార్టీ అధ్యక్ష పదవికి కూడా రిజర్వేషన్ కావాలేమోనంటూ నిట్టూర్పు
- అధిష్టాన పెద్దలు పట్టించుకోవాలని విజ్ఞపి చేస్తున్న నేతలు



మొయినాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29) : ఓ వైపు స్థానిక సంస్థల ఎన్నికలు దూసుకొస్తున్నాయి. మరోవైపు పార్టీకి పెద్ద దిక్కు లేకపోవడంతో పార్టీ శ్రేణులంతా అధికార కాంగ్రెస్ వైపు అడుగులేస్తున్నారు. ఇలాంటి కీలక సమయంలో క్యాడర్‌ను ముందుండి నడిపే నాయకుడు లేక మొయినాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని స్వయంగా ఆ పార్టీ నాయకులే వాపోతున్నారు. మిగతా 2లో

రైతు పండుగ విజయవంతానికి

# చర్యలు తీసుకోవాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 29) : మహబూబ్‌నగర్‌లో నేడు నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్‌లో ఆయన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్‌తో కలిసి జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మిగతా 2లో

## సమస్యల వలయంలో మోడల్ స్కూల్ హాస్టల్

- కంపచెట్లు, పిచ్చిమొక్కలతో నిండిన పరిసరాలు
- విషపురుగుల సంచారం
- మాడిపోయిన అన్నం, పాడైన కూరగాయలు
- సంవత్సరాలు గడుస్తున్న తప్పని నీటి తిప్పలు
- అధికారుల పర్యవేక్షణ లోపం
- విద్యార్థులకు తప్పని తిప్పలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం హాస్టల నిర్వహణకై కోట్ల రూపాయల డబ్బులను వేచించిన క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల పర్యవేక్షణ కొరవడి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల హాస్టల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. విషపురుగులు, దోమలకు నిలయంగా మారాయి. త్రాగడానికి, చేతులు, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి సరైన నిరు లేకపోవడం. ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. మిగతా 7లో

# 'లగచర్ల' భూ సేకరణ రద్దు

- భూ సేకరణ ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వ కీలక నిర్ణయం
- ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం మళ్లీ కొత్తగా నోటిఫికేషన్..!

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 29): లగచర్లలో భూ సేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. గిరిజనుల ఆందోళన నేపథ్యంలో భూ సేకరణను నిలిపివేస్తూ ప్రకటన విడుదల చేసింది. భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరణ నోటిఫికేషన్ ఇస్తున్నట్లు పేర్కొంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఫార్మా కారిడార్ ఏర్పాటు కోసం భూ సేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విధితమే. అయితే స్థానికంగా ఉన్న గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు.

అసలేం జరిగిందంటే...

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్లలో ఫార్మా కారిడార్‌ను స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన విషయం విధితమే. ఈ నెల 11న ఫార్మా కారిడార్ భూ అభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులను అడ్డుకొని దాడికి పాల్పడిన సంఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. తమ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయోద్దని, భూములను తీసుకోరాదని గిరిజనులు ఆందోళన చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని మిగతా 3లో







ఫార్మా కారిడార్ భూ అభిప్రాయ సేకరణలో జిల్లా కలెక్టర్ ను అడ్డుకుంటున్న దృశ్యం (ఫైల్)

# జెండాలు మోసేందుకేనా...

## పార్టీని నడిపేందుకు మేం పనికిరామా..?



**మొదటిపేజీ తరువాయి...** దాదాపు దశాబ్ద కాలం పాటు ఓ అగ్రవర్ణానికి చెందిన నాయకుడినే పార్టీ అధ్యక్ష పదవిలో పెట్టి మిగతా సామాజిక వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేసిన అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే... ఇప్పుడు తన దారి తాను చూసుకొని కాంగ్రెస్‌లో కలిపిపోయారు. అంతకు ముందు పదేళ్ల పాటు బీఆర్ఎస్ అధ్యక్ష పదవిని అనుభవించిన క్యాడర్ లేని లీడర్ కూడా అధికార పార్టీలో కలిసిపోయారు. దీంతో ఖాళీ అయిన ఆ అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని అధిష్టానం సూచిస్తున్నా... మళ్లీ అదే అగ్రవర్ణానికి చెందిన నాయకుడు దొరికే వరకు ఆ పదవిని భర్తీ చేసే ఆలోచన చేయడం లేదు స్థానిక పార్టీ పెద్దలు.

బీసీ నేతలకివ్వాలని డిమాండ్

ఇదిలా ఉంటే... బడుగు బలహీన వర్గాల నాయకులు బీఆర్ఎస్ ఎందరో ఉన్నా... వాళ్లంతా పార్టీ జెండాలు మోసేందుకే తప్పా... పార్టీని ముందుండి నడిపే సత్తా లేదన్నట్లు... ఆ పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చేందుకు స్థానిక బాడా నేతలే కొందరు అడ్డుపుల్లలు వేస్తున్నట్లు బీసీ నేతలు వాపోతున్నారు. మా అభిప్రాయాన్ని ఎవ్వరికి చెప్పాలన్నా... వింటారనే విశ్వాసం లేక ఊరకుండి పోతున్నామంటూ నిట్టూరుస్తున్నారు. ఉద్దమం సమయంలో ఇతర పార్టీల్లో ఉండి అప్పటి ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపిన నేతలే ఆ తరువాత తెలంగాణ ఏర్పడి... పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలో చేరి పదవులను అనుభవిస్తున్నారని, ఆ ఒక్క వర్గానికి చెందిన నేతలనే పదేళ్లు పదవిలో కొనసాగి పార్టీని కష్టకాలంలో వదిలేసి వెళ్లగా... ఇప్పుడు మళ్లీ ఆ వర్గానికి చెందిన నేతనే పట్టుకొచ్చి పదవి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక.. అప్పుడు తన్నులు తిన్నాం... ఇప్పుడు చీత్కారాలు పడుతున్నాం. అంటూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు బీసీ నేతలు.

ఎటు తేల్చక ఏడాది కాలం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తెగించి కోట్లాడిన సమయంలో కష్టాలకు, నష్టాలకు ఓర్చి పార్టీని బతికించిన ఉద్యమ నాయకుడు కుమ్మరి రమేష్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగాడు. తీరా రాష్ట్రం ఏర్పడిన తరువాత గద్ద వచ్చి కోడి పిల్లలు తన్నుకొని పోయినట్లుగా ఉద్యమంలో ఎన్నడూ కానరాని నాయకులు అప్పటికప్పుడు రమేష్ ను... మిగిలిన ఉద్దమకారులను పక్కన పెట్టి హనుమంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున సాగిన సమయంలో మచ్చుకైనా కానరాని వైఎస్ఆర్‌సీపీ భజన చేసిన మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే ఆశీర్వాదంతో అధ్యక్ష గద్దెనెక్కాడు. అప్పటినుంచి పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు పదవి అనుభవించి పార్టీ కష్టల్లో ఉండగా... కాంగ్రెస్‌లో చేరిపోయాడు. అప్పటినుండి సంవత్సర కాలంగా మొయినాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నియామకం ప్రశ్నార్థకంగా మారింది. గత పది సంవత్సరాలుగా రెడ్డి వర్గానికి చెందిన వారే మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. కాబట్టి ఇప్పుడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవి బిసి నాయకుడికి ఇవ్వాలని పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు పట్టు పట్టుబడుతుంటే... కుల రాజకీయాలు చేయొద్దని, కుల ప్రాతిపదికన అధ్యక్ష పదవి ఇవ్వరని, పార్టీలోని కొందరు సీనియర్ నాయకులు బీసీ నాయకులపై మండిపడుతున్నారంట. దాంతో నిరత్సాహంలో ఉన్న బీసీ నాయకులు గత పది సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని పార్టీకి సేవ చేస్తూ వచ్చామని, రాజకీయ అనుభవం ఉన్న అన్ని రకాల అర్హతలు ఉన్న కూడా పార్టీ పదవికి మేము అర్హుత ఎందుకు పొందడం లేదో అర్థం కావడం లేదని వాపోతున్నారు. సర్పంచులకు, ఎంపీటీసీ పదవులకు మాదిరి రిజర్వేషన్ వస్తేగాని తమకు పార్టీ పదవులు ఇచ్చే అవకాశాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షుడి ఎంపికపై ఓ నిర్ణయం తీసుకొని బీసీ నాయకుడిని మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలు కోరుకుంటున్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## రైతు పండగకు బయల్దేరిన రైతులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 29): రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని, రైతులకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాలమూరు జిల్లా కేంద్రంలో జరగనున్న రైతు పండగ వేడుకలకు షాద్‌నగర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాలమూరు రైతు పండగ కార్యక్రమానికి వెళ్తున్న బస్సులను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించిందని, రైతుల తరుపున బీమా చెల్లించేందుకు రూ.1300 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా పాలమూరు జిల్లా కేంద్రంలో రైతు పండగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఏడాది కాలంలో రైతులకు రుణమాఫీ, 500 బోనస్, బీమా వంటి పథకాలను అందించిందన్నారు. రైతు పండగలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పలు పంటల ఉత్పత్తులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 25 విభాగాల ఆధ్వర్యంలో 150 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు వ్యవసాయ శాఖకు చెందిన శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

రైతు పండుగ విజయవంతతానికి

# చర్యలు తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...**

శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమానికి జిల్లాలోని షాద్ నగర్, కల్వకుర్తి నుండి రైతులు, మహిళా రైతులను తీసుకెళ్లుటకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు 95 బస్సులు, మహిళా రైతులకు 45 బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారి, ఒక కానిస్టేబుల్ ను నియమించాలని తెలిపారు. బస్సులు సమయానికి బయలుదేరే విధంగా ప్రణాళిక రూపొందించుకొవాలని సూచించారు. ప్రతి బస్సులో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, రైతులకు భోజన వసతి, వారికి కావలసిన సదుపాయాలు చేపట్టాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండ సంబంధిత అధికారులు సమిష్టిగా పని చేయాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి బాధ్యతతో పని చేయాలని తెలిపారు. అనంతరం డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాల పై సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 1వ తేదీన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రెండో దశకు శంకుస్థాపన చేస్తారని, అందులో భాగంగా విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుండి 8వ తేది వరకు అఓ కప్ క్రీడా కార్యక్రమాలు జరుగుతాయని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. డిసెంబరు 2వ తేదీన 16 నర్సింగ్ కళాశాలలు మరియు 28 పారామెడికల్ సంస్థల ప్రారంభోత్సవం, 213 అంబులెన్స్‌లు, 33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ల ప్రారంభం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను ట్రాఫిక్ వాలంటీర్లుగా చేర్చే పైలట్ ప్రాజెక్ట్ ను చేపట్టడం జరుగుతుందని, జిల్లాలో నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఆర్డీఓ, వైద్య అధికారికి ఆదేశించారు. డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్ రైజింగ్ ఇనిషియేటివ్ ఆవిష్కరణ, జూ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం, నగరంలో రూ.150 కోట్ల విలువైన సుందరీకరణ ప్రాజెక్టులు, కెబిఆర్ పార్క్ సమీపంలోని ఆరు ఫ్లైఓవర్లు/జంక్షన్ల అభివృద్ధి పనులు ప్రారంభం ఉంటుందని తెలిపారు. డిసెంబరు 4వ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ భవనానికి శంకుస్థాపన, వర్చువల్ సఫారీ మరియు ట్రీ ఇంట్రడక్షన్ సెంటర్ ప్రారంభం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 5వ ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం; మహిళా స్వయం సహాయక సంఘాలతో చర్చలు, మేడ్చల్, మల్లేపల్లి, నల్గొండలో ప్రారంభించనున్న మూడు అధునాతన సాంకేతిక కేంద్రాలు (ఏటీసీ) ఘట్‌కేసర్‌లోని బాలికల ఐటీఐ కళాశాల. డిసెంబర్ 6వ తేదీన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కార్యకలాపాలు ప్రారంభం; 244 విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన ఉంటుందని, జిల్లాలో విద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపనకు ఏర్పాటు చేయాలని అన్నారు. డిసెంబర్ 7వ తేదీన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం; లొకేషన్‌లలో ప్రదర్శించడానికి పోలీసు బ్యాండ్‌లు; రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ట్ ఎగ్జిబిషన్‌లు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. డిసెంబర్ 8వ తేదీన 130 మీ సేవా కేంద్రాలతోపాటు ఏడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రాజెక్ట్‌లు ప్రారంభించబడతాయి. ఎఐ సిటీకి శంకుస్థాపన కార్యక్రమం, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన. డిసెంబరు 9వ తేదీన లక్షలాది మంది మహిళా శక్తి సభ్యుల సమక్షంలో సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ. హుస్సేన్‌సాగర్‌లో ముగింపు వేడుకల్లో డ్రోన్ షో, బాణసంచా కాల్చడం, ఆర్ట్ గ్యాలరీ, తెలంగాణ సంస్కృతి, ప్రగతిని చాటిచెప్పే స్టాళ్లు ఉంటాయని అన్నారు. పైన చేపట్టే కార్యక్రమాలలో జిల్లాకు సంబంధించిన కార్యక్రమాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ, గ్రామస్థాయిలో, మండల స్థాయి పరిధిలో, మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించే కార్యక్రమాలకు ఎంపీడీఓలు, కమిషనర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే డాటా నమోదు కార్యక్రమం పలు మండాలలో విజయవంతంగా చేయడం జరుగుతుందని, వెనుకబడిన మండాలలో డాటా నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. డాటా నమోదు కార్యక్రమం ఆదివారం వరకు వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సర్వే డాటా నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట్ మండలంలో కబ్జాలను సహించేది లేదు : తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 29) : గండిపేట్ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాల జోలికొస్తే సహించేది లేదని మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలో ఎక్కడ ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైనా వెంటనే తహశీల్దార్ స్పందిస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డి మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడారు. తాజాగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 232 లో కొంత మంది కబ్జారాయుళ్లు ఇల్లు కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలను చేపట్టి కబ్జా చేస్తున్నారని తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం అందింది. ఆయన వెంటనే స్పందించి ఆర్ఐ సురేష్, విక్రమ్ రెడ్డిలకు అక్రమాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేయగా వారు శుక్రవారం జేసీబీలతో ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గండిపేట్ మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని ఉద్ఘాటించారు. ప్రభుత్వ స్థలంలో తొలగించిన నిర్మాణాలలో మరల ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ‘లగచర్ల’ భూ సేకరణ రద్దు

**మొదటిపేజీ తరువాయి...**

లగచర్ల, పోలెపల్లి, హకీంపేట్, ఆర్‌బీ తండా, పులిచర్ల కుంట తండాల్లో ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫార్మా కారిడార్ ఏర్పాటు కోసం 1314.21 ఎకరాలు భూ సేకరణ చేస్తున్నట్లు జూలై 19, 2024న గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఈ దిశగా అడుగులు వేస్తూ వచ్చింది. అయితే స్థానికంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎం రేవంత్ సర్కార్ వెనక్కి తగ్గింది. ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో కొత్త గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

**ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన**

లగచర్లలో గిరిజనుల ఆందోళనలపై సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే స్పందించారు. లగచర్లలో ఏర్పాటు చేసేది ఫార్మా కంపెనీ కాదని, ఇండస్ట్రీయల్ కారిడార్ అని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇండస్ట్రీయల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్లు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదన్న విషయాన్ని గుర్తు చేశారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమన్నారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేయడమే తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదన్నారు. ఉపాధికి అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రీయల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. 2009 నుంచి కొడంగల్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నానని, అత్యంత వెనకబడిన కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవలన్న తపన ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్న తపన, తలంపే తప్ప వారిని ఇబ్బంది పెట్టాలని నేనెందుకు అనుకుంటాను, అలాంటి ఆలోచన కలలో కూడా చేయనని వామపక్ష నేతలతో నా ఆలోచన పంచుకున్నాను అని సీఎం రేవంత్‌రెడ్డి ట్విట్ చేశారు. భూ సేకరణ ప్రక్రియలో కూడా పరిహారం పెంచే విషయంపై కూడా ఆలోచిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలపగా ఆ దిశగా సర్కార్ నుంచి కీలక ప్రకటన వస్తుందని అంతా భావించారు. కానీ గిరిజనుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. భూ సేకరణ ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. దీంతో లగచర్ల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**● పీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలో 2.23కోట్ల నిధులతో ఆదివృద్ధిపనులు ● డ్రైనేజ్, సీసీరోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ అమర్ సింగ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 29): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 4,9,19,21,22 డివిజన్లలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణపనులను రూ. 2. 23లక్షల నిధులతో పనుల ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్లు హాజరై కార్పోరేషన్ లోని పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపణలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్గ దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ రఘు, డీఈ సాయినాథ్ గౌడ్. కార్పోరేటర్లు బీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, కౌడె పోచయ్య, అనంత రెడ్డి, బచ్చరాజు,పిట్టల మల్లేష్, మద్ది యుగేందర్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి. అలువాల సరిత యాసారం మహేశ్వరి. కేతావత్ సుభాష్ నాయక్ నాయకులు బోడిగె కృష్ణ గౌడ్, బైటింటి ఈశ్వర్ రెడ్డి మాడుగుల చంద్రా రెడ్డి, బండారి రవీందర్ కుర్ర శ్రీకాంత్ గౌడ్ కోఆప్షన్ సభ్యులు తదితరులు.

# సర్వే నం. 315 ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

**● మండల తహసీల్దార్ వెంటనే చర్యలు తీసుకోవాలి**

కీసర,మేజర్ న్యూస్(నవంబర్,29):కీసర మండల పరిధిలోని కీసర రెవెన్యూ సర్వే నంబర్ 315లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు ఫ్రీకాస్ట్ వాల్ నిర్మాణం ద్వారా గుట్టు చప్పుడు కాకుండా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారు. స్థానికులు ఈ అక్రమ కబ్జా ప్రయత్నాన్ని అడ్డుకున్నప్పటికీ, కబ్జాదారులు తమకు జిల్లా స్థాయి నుంచి ప్రస్తుత ప్రభుత్వ అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.గతంలోనూ ఇలాంటి కబ్జా యత్నాలు జరిగినప్పుడు రెవెన్యూ అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకొని నిర్మాణాలను తొలగించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరోసారి ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మండల తహసీల్దార్ వెంటనే రంగంలోకి దిగి, సర్వే నం. 315లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా దర్యాప్తు చేసి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్. రెవెన్యూ శాఖ అధికారులు ఈ అంశాన్ని ప్రాధాన్యతతో పరిగణించి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కీసర గ్రామస్తులు కోరుచున్నారు.



# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన

**: కీసర ఎస్ఐ వెంకటేష్ విద్యార్థులతో చర్చ**

కీసర (నవంబర్ 29):కీసర పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ శుక్రవారం కీసర మండల కేంద్రంలోని అరుంధతీ హై స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్ సైబర్ నేరాల పెరుగుతున్న ప్రమాదాలను వివరించడంతో పాటు, ఆన్‌లైన్ భద్రతా చట్రం, వ్యక్తిగత డేటా రక్షణ పద్ధతులు, సోషల్ మీడియా జాగ్రత్తలు వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే, మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై పడే ప్రతికూల ప్రభావాలు, వాటి చట్టపరమైన గమనికలను వివరించారు. విద్యార్థులు ఈ అంశాల్లో అవగాహనతో ఉండి తమ భవిష్యత్తును రక్షించుకోవాలని ఆయన సూచించారు. చట్టపరమైన సాయం అవసరమైనప్పుడు పోలీసులను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్న, స్కూల్ అధ్యాపకులు హిమ బిందు,ప్రతిమ,క్రిష్ణ వేణి, మసూద్ అల్లం విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో సైబర్ భద్రతా చైతన్యాన్ని పెం పొందించడంలో, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై స్పష్టత ఇవ్వడంలో కీలకంగా నిలిచింది.






## సమగ్ర ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్

*మొదటిపేజీ తరువాయి...*

కుటుంబ సర్వేలో భాగంగా కలెక్టర్ ఎన్యుమారేటర్‌కు పూర్తి సమా చారాన్ని ఇచ్చి, స్వయంగా ఫారం పిలప్ చేసి ఫారం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు మంచిగా సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో కుటుంబ సర్వే పూర్తయిందని, డేటా ఎంట్రీ వేగవంతం గా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో డేటా ఎంట్రీని చేపట్టినట్లు అలాగే మునిసిపాలిటీలలో డాటా ఎంట్రీ ని చేసేందుకు కంప్యూటర్లను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ తో పాటు ఏనుమరేటర్ లు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలకు నీరు సమయానికి పెట్టాలి

**పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(నవంబర్, 29):మొక్కలకు నీరు సమయానికి పెట్టాలని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి స్థానిక హరితహారం ఇన్ చార్జ్ ను ఆదేశించారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కాచవాని సింగారంలో గల బృహత్ పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనాలను శుక్రవారం ఆయన కమిషనర్ వీరారెడ్డి తో కలిసి సందర్శించి మొక్కల పెంపకం తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మొక్కలు, చెట్ల పెంపకంలో అన్ని రక్షణ చర్యలు విధిగా తీసుకొని, సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరితహారం ఇంచార్జ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ లు సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాంపల్లి దయార చెరువు అక్రమ భూ దందాపై ఫిర్యాదు

**హైడ్రా కమీషనర్‌కు కందాడి అంజి రెడ్డి విజ్ఞప్తి**



కీసర, మేజర్ న్యూస్,(నవంబర్ 29):రాంపల్లి రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 457/1/ఆ లో విస్తీర్ణం 2.17 గుంటల దాయర చెరువు భూమిని అక్రమంగా మట్టితో నింపి, ప్రికాస్ట్ వాల్ నిర్మించి నీరు అడ్డుకునే ప్రయత్నంపై హైడ్రా కమీషనర్ రంగనాథ్ కి ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదును స్థానిక రైతు కందాడి అంజి రెడ్డి చేశారు.ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ, “చెరువులో పోసిన మట్టిని తొలగించి, చెరువును అభివృద్ధి చేయాలి. అక్రమ నిర్మాణం ద్వారా పొలాలకు నీరు రాకుండా చేసిన కందాడి వెంకట్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి,” అని కోరారు.అలాగే, ధరణి రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 457/1/ఆ లోని భూమిని బ్లాక్ లిస్ట్‌లో చేర్చి, భూసమందమైన ట్రాన్సాక్షన్లను నిలిపివేయాలి అని హైడ్రా కమీషనర్‌ను కోరారు. చెరువుల పరిరక్షణ, భూభాగాల సంరక్షణకు ప్రభుత్వ చర్యలు అవసరమని అంజి రెడ్డి తెలిపారు.



# గురుకుల పాఠశాలను సందర్శించిన... అందెల



▶▶ ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్య సంస్థల కార్యదర్శులు ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు...

▶▶ మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 29):ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిలు ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లుని అందెల శ్రీరాములు యాదవ్ ప్రశ్నించారు...? ఆయన శుక్రవారం నాడు గురుకుల పాఠశాలను సందర్శించి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యా వ్యవస్థ మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న నాదర్గుల్ గురుకుల పాఠశాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని నిత్యం ఏదో ఒక గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో కొందరు అనారోగ్యంతో ఇంకొందరు ఆత్మహత్యలకు పాల్పడుతూ విద్యార్థులు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరకాలంలో 51 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్షంచాలని క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కరించాలి ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గురుకులాలలో మంచినీటి సరఫరా కోసం ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని స్నానపు గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా సీఎం ఆదేశించాలినీ అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని గురుకుల పాఠశాలలకు జిల్లా కలెక్టర్ స్థానికంగా ఉన్నటువంటి నాయకులతో కలిసి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని శ్రీరాములు కోరారు .అనంతరం ప్రిన్సిపల్ తమ గురుకుల పాఠశాల యొక్క ఇబ్బందులను పరిస్థితులను శ్రీరాములకు తెలిపారు. ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్ కు అడిషనల్ కలెక్టర్ కి మునిసిపల్ కమిషనర్ కి విన్నవించిన తమ సమస్యలు తీరడం లేదని ప్రిన్సిపల్ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, భారతీయ జనతా యువమోర్చ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్ ముదిరాజ్, జిల్లా భారతీయ జనతా యువమోర్చా నాయకులు ఇల్లందుల సాయి సంతోష్, యాతం వెంకటేష్, కీసర శ్రీకాంత్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పవన్ కుమార్, ప్రవీణ్ గౌడ్, మల్లెల మహేందర్, శివప్రసాద్, భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పింది దీక్షా దివాస్..



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 29): 1956 నవంబర్ 1 నుండి తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని తెలంగాణ ప్రజలకు చూపించడానికి తెలంగాణ చరిత్రను మలుపుతిప్పడానికి 2009 నవంబర్ 29న ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రావడమో చావడమో అనే నినాదంతో అమరణ దీక్ష చేపట్టిన రోజును మనం అందరం తలుచుకొని కాంగ్రెస్ హయాంలో ప్రజలు పడుతున్న కష్టాలకు దృష్టిలో పెట్టుకొని దీక్షా దివాస్‌ను స్పూర్తిగా తీసుకొని మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ నాయకులు కలిసి పుప్పాలగూడ ఎల్ఐసి కాలనీ వద్ద గుట్ట మీది నరేందర్, విఠల్ ఆద్వర్యంలో జెండా ఎగురవేసి మణికొండ ఆంధ్రా బ్యాంక్ సర్కిల్‌లో సంగం శ్రీకాంత్ ఆద్వర్యంలో పైప్‌లైన్‌రోడ్డులోగల లాలమ్మ గార్డెన్ సమీపంలో బుద్దోలు బాబు, నెక్నాంపూర్‌లో కందాడ ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ పతాకావిష్కరణ చేసి పార్టీ నాయకత్వాన్ని బలపరిచి ప్రజల సమస్యలపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, స్థానిక కౌన్సిలర్ నవీన్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, సినియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, యాలల కిరణ్, రామసుబ్బారెడ్డి, మల్లేష్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, నాయుడు, షేక్ఆరిఫ్ గణేష్, శ్రీకర్, బాబు, దిలీప్, బోడ్డు శ్రీధర్, మహేష్, శ్రీనివాస్, బాలాజీ, రేఖ, సుమ, నర్సింగరావు, కృపాకర్, కరుణాకర్, మోనేశ్, తిరుపతి, ఎల్లస్వామి, ఉసేన్, గట్టు చంద్రశేఖర్, గోపి సాగర్, సంగం ప్రశాంత్, బాలకృష్ణ, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

## భూత్పూరు రైతు పండగను జయప్రదం చెయ్యండి : ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై యేడాది పూర్తవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతుపండుగ సంబురాలను రైతులు, ప్రజలంతా విజయవంతం చేయాలని ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్న యాట గీతనర్సింహ్మముదిరాజ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో కాలంలోనే అన్నదాతల సంక్షేమానికి 54,280 కోట్ల రూపాయలు ఖర్చు చేసినటుల ఆమె వివరించారు. ఈ మేరకు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, ఏఎమ్‌సి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న గూడూరు భాస్కర్‌రెడ్డి, నాయకులతో కలిసి ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30న మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూరులో జరిగే రైతు పండుగకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలనీ తెలిపారు. ఈ బారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడమే కాకుండ ఈనెల 30న మరో 4 నాలుగు లక్షల మందికి రుణమాఫీ చేయనున్నట్లు ఏఎమ్‌సి నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్న యాట గీత తెలిపారు. అంతేగాకుండ సంక్రాంతి నుంచి ఎకరాకు రూ.7,500 రైతు భరోసా సాయం, దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ కాబట్టి ప్రతి ఒక్క రైతన్నలు రైతు పండుగ సంబరాలలో పాల్గొనగలరని ఆమె కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టనున్న అజీమ్, వస్పుల శ్రీశైలం, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల నూతన కమిటీ ఎన్నిక



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు29): మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు శుక్రవారం మహేశ్వరం మండల ఇంచార్జీలు బక్కని రవి మాదిగ, బుర్ర రవి మాదిగల అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాల్ల బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్లా ప్రసాద్ మాదిగలు హాజరై మహేశ్వరం నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఏకగ్రీవం ఎన్నుకున్నారు.

మహేశ్వరం మండలం అధ్యక్షులుగా ఎర్ర గణేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా అదిరాల స్వామి మాదిగ ,ఉపాధ్యక్షులుగా మచంపల్లి మల్లేష్ మాదిగ ,కార్యదర్శిగా కొంగారి భిక్షపతి మాదిగ లను ఎన్నుకున్నారు.

★మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) మహేశ్వరం నూతన కమిటీ

అధ్యక్షులుగా ఎర్ర కృష్ణ మాదిగ ,ఉపాధ్యక్షులుగా నదికూడ అర్జున్ మదిగ గాలను నియమించడం జరిగింది త్వరలో పూర్తి కమిటీని ప్రకటిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షడు మాట్లాడుతూ...నా పై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయ చేస్తానని అన్నారు. ఎమ్మార్ఫీఎస్‌తో ముందుడి ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈపద వి ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొంట జంగయ్య మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, తొంట రవి మాదిగ, అర్జున్ మాదిగ, జగన్ మాదిగ మాదిగా ఎంప్లాయిస్ ఫెడరేషన్, శంకరయ్య మాదిగ, రాకేష్ మాదిగ, పోట్టగల బాలరాజ్ మాదిగ, ఏర్ర రాజు, ఎర్ర సంజీవ, ఎర్ర శేఖర్, సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్‌కు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు

## ★పెంజర్ల లో బిఆర్ఎస్ జండా ఎగరవేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ






కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): బిఆర్ఎస్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు శుక్రవారం చేపట్టిన దీక్షా దివాస్ కార్యక్రమం గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి కొత్తూరు మండలం నుండి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పెంజర్ల గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయగా, ఎస్.బి పల్లిలో, బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు బిఆర్ఎస్ జండా ఎగరవేశారు. అనంతరం ఎమ్మె సత్యనారాయణ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీతో దీక్షా దివాస్‌కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల విభాగం అధ్యక్షులు కడల శ్రీశైలం, పిఎసిఎస్ డైరెక్టర్, ఎమ్మె అజయ్, ఎమ్మె నర్సింహ్మ, దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి బి. రాజు, నాయకులు జైపాల్, వనం బాలరాజు తదితరులు ఉన్నారు.

# స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన ఘనుడు కేసీఆర్

● ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్
● స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు
● ఉద్యమ క్షణాలతో తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదాం ● మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివస్





మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 29): తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన ఘనత కె సి ఆర్ కే దక్కుతుందని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు.దీక్ష దివాస్ నేపథ్యంలో బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.భారత రాష్ట్ర సమితి పిలువు మేరకు శుక్రవారం మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబీపూర్ రాజు అధ్యక్షతన దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించినందునే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించ్చిందని, పదేండ్లపాటు కె సి ఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆదర్శంగా తీర్చిదిద్దారని పలువురు నేతలు కొనియాడారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భంగా ఉద్యమ క్షణాలను నెమరేసుకొని మరోమారు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవు దామని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి,కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, నందికంటి శ్రీధర్,జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ కొల్తూరిమహేష్, నాయకులు లేతకుల రఘుపతి రెడ్డి, పీర్జాదిగూడ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు నుండి దీక్షా దివస్ ప్రోగ్రాంకు ధూమ్ ధామ్‌గా వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

● మాజీ ఎమ్మెల్యే పైలెట్ ఆధ్వర్యంలో వెళ్లిన నేతలు
● గులాబీ జెండాలతో సాగిన ర్యాలీ



ర్యాలీకి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 29): జిల్లా కేంద్రమైన వికారాబాద్‌లో శుక్రవారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ చేపట్టిన దీక్షా దివస్ ప్రోగ్రామ్‌కు తాండూరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల్లో పెద్ద సంఖ్యలో ధూమ్ ధామ్ గా వెళ్లారు. ముందుగా తాండూరు టౌన్‌లోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ నివాసం దగ్గర తాండూరు టౌన్ తో పాటు సెగ్మెంట్ లోని పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్, యాలాల, కోట్ పల్లీ, మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నేతలు సమావేశం అయ్యారు. నేతలు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చర్చించారు. పెద్ద సంఖ్యలో శ్రేణులు తరలి రావడం, మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జై కెసిఆర్, జై కేటీర్ అంటూ నినాదాలు చేశారు ఇక్కడి నుండి వాహనాల్లో ర్యాలీ గా వికారాబాద్ బయలు దేరారు వాహనాలకు గులాబీ జెండాలు కట్టడం, గులాబీ స్టిక్కర్స్ వేయడంతో ఎక్కడ చూసిన గులాబీ మాయం గా కనిపించింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్య ల సాధన కొరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతగాని అడ్డమైన హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను దగా చేస్తుంది అని అన్నారు. రైతు బంధు, రుణ మాఫీ కాక రైతులు నానా అవస్థలు పడుతున్నారు అని చెప్పారు. పాల న చేయడంలో కాంగ్రెస్ పార్టీ కి చేత కావడం లేదు అని ఒక్క ఏడాది లోనే ప్రజల్లో ఆ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకం వచ్చిందని అన్నారు. ముమ్ముందు వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లొ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట నేత శ్రీశైలరెడ్డి, తాండూరు ప్రాంతం కు చెందిన నేతలు అప్పు, (తాండూరు )శ్రీనివాస్ యాదవ్ (పెద్దేముల్ )నర్సిరెడ్డి (బషీరాబాద్ )రవీందర్ రెడ్డి (యాలాల )రెడ్డి (తాండూరు ) నేతలు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నర్సిములు, నరేందర్ గౌడ్, రాజన్ గౌడ్, తో పాటు మహిళ నాయకురాళ్లు విజయలక్ష్మి, శకుంతల, శోభ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# తోటి ఉద్యోగికి ఆర్థిక సహాయం అందించిన ఆర్టీసీ ఉద్యోగులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 29): హకీంపేట్ ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ ములుగు రవీందర్ గత నెల 24న బ్రెయిన్ స్ట్రోక్‌తో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. రవీందర్ మృతి తరువాత ఆయనకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. వీరు ఇంకా చదువుకుంటున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హకీంపేట్ డిపో ఉద్యోగులు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. మొత్తం రూ. 87,500ను రవీందర్ భార్య మరియు పిల్లలకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో సీనియర్ ఎడిసి బాలరాజు గౌడ్, ఎడిసి శ్రీనివాస్, గోపు శ్రీనివాస్, పవన్ కుమార్, రామ్ చందర్, సుజిత్ కుమార్, కన్యాకుమారి, వినోద, సులోచన, తులసి రామ్, కేపీ రావు, జెఎస్ రెడ్డి, కెఎస్ రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగస్తులు

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 29): పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని అంగడిరైచూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంట గదులను పరిశీలించారు. వంట ఏజెన్సీ మహిళలతో మాట్లాడి బియ్యం ఎలాగున్నాయని అడిగారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అన్నం ఎలా ఉంటోంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా..? అని తెలుసుకున్నారు. భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయోద్దని ఉపాధ్యాయులకు, వంట ఏజెన్సీకి సూచించారు. వంట వండే పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత్రలను ప్రతీ రోజు శుభ్రపర్చుకోవాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు.

# తాండూరులో జరిగిన వివిధ ప్రోగ్రామ్సులల్లో పాల్గొన్నా చీఫ్ విఫ్ పట్నం

● పలువురు నేతలతో కలిసి పాల్గొన్న మహేందర్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 29): తాండూరు పట్టణంతో పాటు వివిధ చోట్ల జరిగిన శుభ కార్యాలతో పాటు మరి కొన్ని కార్యక్రమాలల్లో శుక్రవారం నాడు ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు పలువురు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు తదితరులతో కలిసి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. తాండూరు కు చెందిన న్యాయవాది శ్రీనివాస్ కుమారిని వివాహ వేడుకల్లో పాల్గొని వదు వరు లైన దినేష్, భార్గవి లను ఆశీర్వాదించారు. మరి కొన్ని గ్రామాలకు వెళ్లి వారి వారి కుటుంబాలను పరామర్శించారు చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి వెంట నేతలు కరణమ్ పురుషోత్తం రావు, అబ్దుల్ ఖావి, రాజ్ శేఖర్, బలవంత్ రెడ్డి, పి ఆరో ఓ మల్లా రెడ్డి తదితరులు ఉన్నారు.

# తాండూరు ఎమ్మెల్యే బ్రదర్స్‌ను కలిసిన టెంపుల్ కొత్త పాలక వర్గం

● టెంపుల్ ప్రతిష్ట తను మరింత పెంచాలి
●ఎమ్మెల్యే బ్రదర్స్ సూచనలు



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 29): తాండూరు పట్టణంలోని భద్రప్ప దేవస్థానంకు కొత్తగా నియామకం ఐన పాలకవర్గం చెర్మన్ తో పాటు సభ్యులు శుక్రవారం నాడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో పాటు ఆయన సోదరుడైన అర్బీఓఎల్ ప్యాక్టరీ అధినేత శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు. కొత్త చెర్మన్ పటేల్ కిరణ్ కుమార్ తో పాటు సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు చేరుకొని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ధన్యవాదాలు చెప్పి ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు అలాగే ఎమ్మెల్యే సోదరుడైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి ని కూడా కలిసి ధన్యవాదములు తెలిపి సన్మానం చేశారు. కొత్తగా ఏర్పడిన పాలక వర్గం టెంపుల్ ప్రతిష్ట ను మరింత పెంచి అభివృద్ధి పరుచాలి అని ఎమ్మెల్యే బ్రదర్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ కొత్తగా నియామకం ఐన సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థపై చిన్నచూపా

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 29): ప్రభుత్వం విద్యావ్యవస్థపై చిన్నచూపు చూస్తుందని, ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్నా నేటికీ ఆ శాఖకు మంత్రిని కేటాయించకపోవడం శోచనీయమని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ విమర్శించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని పలు హాస్టళ్లలో విద్యార్థులకు అందించే భోజన సదుపాయాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా ఉంటుందన్నారు. పర్యవేక్షణ, సమీక్షలు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులు నాణ్యత లేని భోజనం చేసి ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అన్నారు. విద్యార్థులు తమ బాధను చెప్పుకునేందుకు సంబంధిత శాఖ మంత్రి లేరని, విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, మహేందర్, గణేష్, పాల్గొన్నారు.

# రసాభాసాగా బీజేఎంసీ సమావేశం




గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కౌన్సిల్ సమావేశం రసాభాసాగా మారింది. మేయర్, డిప్యూటీ మేయర్‌లకు వ్యతిరేకంగా పనులకు 14 మంది కార్పొరేటర్లు తీర్మానం పెట్టారు. మేయర్, డిప్యూటీ మేయర్‌లకు సంబంధించిన కార్పొరేటర్ల అభివృద్ధి పనులను కూడా మెజారిటీ కార్పొరేటర్లు అడ్డగించారు. దీంతో కౌన్సిల్ హాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కౌన్సిల్ సమావేశంలో 21 మంది సభ్యులకు గాను 18 మంది పాల్గొనగా అందులో మేయర్, డిప్యూటీ మేయర్‌లకు ఇద్దరు సభ్యులు మద్దతు తెలిపారు. 14 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ఒక్కసారిగా కౌన్సిల్ హాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీజేఎంసీలో ఒకప్పుడు డిప్యూటీ మేయర్ చెప్పిందే వేదంగా భావించే కార్పొరేటర్లు, ప్రస్తుతం ఆయనకు వ్యతిరేకంగా కౌన్సిల్ సమావేశంలో నిలబడటం కార్పోరేషన్ పనులను ఆశ్చర్యానికి గురి చేసింది. రూ.27,14,95,000లతో బీజేఎంసీ అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. వీడీసీసీ నిర్మాణం కోసం రూ.1205.55 లక్షలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూ.470.9 లక్షలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.405 లక్షలు, పార్కులు, అత్యవసర వస్తువులు రూ.135 లక్షలు, ఇతరాలకు రూ.498.5 లక్షల కేటాయించుకొని ఆమోదించారు.

# పీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీని కలిసిన జడల




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : మాజీ ఎంపీ, పీసీసీ ప్రచార కమిటి చైర్మెన్ మధు యాష్కీని శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ అద్యక్షులు జడల రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలని మధు యాష్కీ సూచించినట్లు జడల రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

- భూత్పూరు రైతు పండగను జయప్రదం చేద్దాం
- తలకొండపల్లి మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 29) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సర కాలం గడిచిన శుభ సందర్భంగా ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వంలో రైతు పండుగను జయప్రదం చేయాలని తలకొండపల్లి మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు పిలుపునిచ్చారు. నేడు మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూరులో జరిగే రైతు పండుగకు తలకొండపల్లి మండలం నుండి రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించు బారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కల్వకుర్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం, సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఈనెల 30న మరో 4 నాలుగు లక్షల మందికి రుణమాఫీ, సంక్రాంతి పండుగ నుడి ఎకరాకు రూ.7,500 రైతు భరోసా సాయం అందజేయడం జరుగుతుందన్నారు. దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది కాబట్టి ప్రతి ఒక్క రైతన్న రైతు పండుగ సంబరాలలో పాల్గొనాలని మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు పిలుపునిచ్చారు.

## గిరిజనుల ఐక్య పోరాటాలతోనే రేవంత్ సర్కార్ దిగొచ్చింది

### – కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): వికారాబాద్ జిల్లా లగచర్లలో గిరిజన భూముల్లో ఏర్పాటుచేయతలపెట్టిన ఫార్మా రద్దుకు రేవంత్‌రెడ్డి సర్కార్ దిగిరావడానికి గిరిజనుల ఐక్య పోరాటాల తోనే సాధ్యమైందని కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ అభిప్రాయపడ్డారు. అమాయక గిరిజనులను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా వారంతా సంఘటితంగా మా ప్రాణాలైన ఇస్తాం కాని, భూములు ఇచ్చే ప్రసక్తిలేదని ముక్తకంఠంతో ప్రభుత్వానికి బదులివ్వడంతో చేసేది లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా ఏర్పాటును ఉపసంహరించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పోరాడి త మ భూములను కాపాడుకున్న లగచర్ల, హకీంపేట, పోలేపల్లి గ్రామ ప్రజలందరికి దశరథ్‌నాయక్ అభినంధలు తెలిపారు.

## ఆర్థిక స్వావలంబనకు చిరునామ మహిళ పొదుపు సంఘాలు :ఏపీయం కవిత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 29): మహిళలు ఆర్థిక స్వాలంబనకు పొదుపు సంఘాలు ఎంతో పడుతున్నాయని ఏపీఎం కవిత అన్నారు. మండలంలోని నేదునూరు గ్రామ స్నేహ సంఘంలోని మానస మహిళా పొదుపు సంఘం 25 వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా ఏపీయం, బ్యాంక్ మేనేజర్ రాధాకృష్ణలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం 13 మంది సభ్యులతో ఏర్పడి నేడు రూ.6 లక్షల 50 వేల పొదుపు ఉందని, 8 పర్యాయాలు బ్యాంక్ ఋణం పొందినట్లు తెలిపారు. ఇద్దరు సభ్యులు వ్యాపారం చేస్తున్నారని, మిగిత సభ్యులు వ్యవసాయం చేస్తున్నారని బ్యాంక్ లోన్ ద్వారా సంఘం సభ్యులు అభివృద్ధిలోకి నడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం 13 మంది సభ్యులు 15 లక్షల బ్యాంక్ ఋణం పొంది ఒక్కొక్కరు రూ.6 లక్షల 50 లోన్ తీసుకుని వంద శాతం చెల్లించినట్లు తెలిపారు. ప్రతి మహిళా సంఘం సభ్యులు బ్యాంక్ అందించే ఋణంతో పాటు, పొదుపులను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు గణేష్ , మాధవి, హైమావతి, వీవోఏ మమత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంక్,పార్క్ పరిరక్షణపై కాలనీవాసులు డిమాండ్



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 29)ః మణికొండ మున్సిపల్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ (సర్వే నెం. 22 బై పి, 23, 24, 25, 26)లోని ప్లాట్ నెంబర్. 336 మరియు 337 విస్తీర్ణం 527 గజాల స్థలంలో సెప్టిక్ ట్యాంక్ మరియు పార్కును ఆక్రమించి మున్సిపల్ డోర్ నెంబర్‌లను (6-1-336 మరియు 6-1-337) కేటాయించడంపై స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ హెచ్ఎమ్‌డిఎ తప్పుడు నివేదిక ఆదారంగా ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. హైడ్రా కమిషనర్ ఈ సమస్యపై దృష్టి సారించి పందన వాగు మరియు బఫర్ జోన్ నిబంధనలను పాటించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కొరారు. అక్రమ నిర్మాణాల వల్ల కాలనీలో పర్యావరణానికి హాని కలుగుతుందని, పార్కు స్థలం భవిష్యత్ తరాలకు అవసరం అని, కాలనీవాసులు సమస్యలను త్వరలో పరిగణలోకి తీసుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, సందీప్, జశ్వంత్, అష్రఫ్ అఫ్సాన్ సాబ్, నాగరాజు, మల్లికార్జున రెడ్డి, స్వప్న, సుజాత, రాధిక, పారిజాత, అనిత్, నరసింహరెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి 60 వేల చెక్కు

★ అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి అందజేసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 29):అనారోగ్యంతో బాధపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన లబ్ధిదారులు పద్మ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన 60 వేల రూపాయల చెక్కును శుక్రవారం నాడు మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

# బీజేఎంసీలో గిరిజన కార్పొరేటర్‌నసే చిన్న చూపు తగదు

– తనను ప్రజలు ఎన్నుకుంటేనే కార్పొరేటర్‌ను అయ్యా – బీజేఎంసీ కౌన్సిల్ సమావేశంలో తనకు అవమానం జరిగిందని ఆవేదన చెందిన కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గిరిజన కార్పొరేటర్ అయిన తనను కౌన్సిల్ సమావేశంలో తనను అవమానించడం తీవ్రంగా బాదించిందని 10 వ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కౌన్సిల్ సమావేశంలో 10 వ వార్డు కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్‌ను 14 మంది కార్పొరేటర్లు కలిసి అవమానించడం పట్ల పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్ మాట్లాడుతూ.. బీజేఎంసీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాను పెట్టిన అభివృద్ధి పనులను తొలగిస్తూ అందరి ముందు అవహేళన చేశారని అన్నారు. గత వారం కమిషనర్ ఆదేశాల మేరకు ఏఈ, డీఈలు కార్పోరేషన్ పరిధిలోని 22 వార్డులకు గాను 50 లక్షల చొప్పున అభివృద్ధి పనులకు నిధులను కేటాయించారన్నారు. కనీసం రూ.30 లక్షల అంచనా ఎజెండాను పంపారని గుర్తు చేశారు. ఎజెండా ప్రకారం తన వార్డులో రూ.50 లక్షల అభివృద్ధి పనులను పెట్టానని తెలిపారు. నిబంధనల మేరకు తాను అభివృద్ధి పనులను పెడితే తనపై కక్ష సాధింపు చర్యగా ఒక గిరిజన కార్పొరేటర్ అని తన వార్డులో పెట్టిన అభివృద్ధి పనులను మిగతా కార్పొరేటర్లు కలిసి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేషన్‌లో అన్ని వార్డులకు సమాన నిధులను కేటాయించాల్సి ఉండగా తనపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. దీనిపై వెంటనే కమిషనర్ స్పందించి తన వార్డుకు నిధులను కేటాయించాలని, లేని పక్షంలో మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు.

# సమస్యల వలయంలో మోడల్ స్కూల్ హాస్టల్

- కంపచెట్లు, పిచ్చిమొక్కలతో నిండిన పరిసరాలు
- విషపురుగుల సంచారం
- మాడిపోయిన అన్నం, పాడైన కూరగాయలు
- సంవత్సరాలు గడుస్తున్న తప్పని నీటి తిప్పలు
- అధికారుల పర్యవేక్షణ లోపం
- విద్యార్థులకు తప్పని తిప్పలు



వంటగదిని పరిశీలిస్తున్న తహసిల్దార్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం హాస్టల నిర్వహణకై కోట్ల రూపాయల డబ్బులను వేచించిన క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల పర్యవేక్షణ కొరవడి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల హాస్టల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. విషపురుగులు, దోమలకు నిలయంగా మారాయి. త్రాగడానికి, చేతులు, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి సరైన నిరు లేకపోవడం. ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.

**తహసిల్దార్ పరిశీలించడంతో బయట పడ్డ సమస్యలు**

ముజాహిద్ పూర్ మోడల్ హాస్టల్లో విద్యార్థుల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న తహసిల్దార్ మురళీధర్ పర్యవేక్షించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హాస్టల్లో సరైన భోజన వసతి లేదన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని చెప్పారు. సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే గుడ్లు ఇచ్చారని చెప్పారు. ప్రతిరోజు టిఫిన్ పులిహోరతోనే సరిపెడుతున్నారని చెప్పారు. త్రాగటానికి కూడా సరైన నిరు లేకపోవడంతో మిషన్ భగీరథ పైపుల ద్వారా బకెట్లలో నీటిని పట్టుకుని వాడుకుంటున్నామని చెప్పారు. అనంతరం తహసిల్దార్



తహసిల్దార్‌కు సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న విద్యార్థులు

హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులు తహసిల్దార్ కు సమస్యలపై వినతి పత్రం అందించారు. వెంటనే ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవికి సమస్యల పట్ల తహసిల్దార్ వివరించడంతో హుటాహుటిన హాస్టల్ కు చేరుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి హాస్టల్లో విద్యార్థులతో కలిసి మాట్లాడారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. సరైన భోజన వసతి లేకపోవడంతో హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి సమస్య ఉండడంతో మిషన్ భగీరథ డిఈ సుబ్రమణ్యంకు చెప్పడంతో అక్కడికి చేరుకున్న డిఈ వాటర్ సదుపాయాలపై పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

**విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు**
**జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి**

విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ హాస్టల్లో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హబీబ్ అహ్మద్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి ఎక్సిబా, హాస్టల్ కేర్ టేకర్ కల్పన, కారోబార్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ప్రగతిపథంలో నడిపించటమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- 886 మంది రైతులకు 7,89,26000 రుణాలు ఇచ్చాం
- 392 మంది రైతులకు గాను 2.77 కోట్ల రుణమాఫీ
- రైతు పండుగ ఉత్సవాలు రైతుల అభివృద్ధి కోసమే
- తట్టెపల్లి పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి వెల్లడి





కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, కావున రైతులను అభివృద్ధి పథంలో నడిపించటమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని, ప్రభుత్వం చేపట్టే రైతు పండుగలో రైతులు పాల్గొని విజయవంతం చేయండి అని మాజీ డి సి సి బి చైర్మన్ ప్రస్తుత తట్టేపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ రుద్రారం లక్ష్మారెడ్డి వెల్లడించారు... తమ సొసైటీ లో మొత్తం 886 మంది రైతులకు గాను, 7,89,26000 రుణాలు ఇచ్చామని ఇందు లో 392 మంది రైతులకు గాను 2.77 కోట్ల రుణమాఫీ వొచ్చిందని, ఇంకా 5.12 కోట్ల రుణమాఫీ కావలసిన ఉందని తెలిపారు. కొత్తగా 185 మంది రైతుల కు గాను 1.60 కోట్ల రుణాలు ఇచ్చామని తెలిపారు. ఇంకా ఒక కోటికి పైగా (ఎల్టీ) రుణాలను త్వరలోనే అందిస్తామని తెలిపాడు. అంతేకాకుండా తమ సొసైటీ నుండి నిర్మించిన రెండు గోదాములను లీజుకు ఇవ్వడానికి తమ సొసైటీ సిద్ధంగా ఉందని,రైస్ మిల్లులు గాని, దాల్ మిల్లులు కానీ, లేదంటే సుద్ద పరిశ్రమలు కానీ ఏదైనా ఆ గోదాముల్లో పెట్టుకోవొచ్చని తెలిపాడు. ఆసక్తి కల వారు తమను సంప్రదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ సీఈఓ రాజా మౌళి, జగదీష్, మాజీ ఎంపీటీసీ శంకర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## విరోచిత పోరాటానికి బయపడి
## ఫార్మాసిటిని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ

- బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు, లాగచేర్ల రైతుల సంఘటిత, వీరోచిత, పోరాటనికి బయపడి,ఫార్మ సిటీని రేవంత్ రెడ్డి సర్కార్ వెనక్కి తీసుకుందని బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు భూమొల్ల కృష్ణయ్య అన్నారు. లగచెర్లలో మూడు పంటలు పండే పచ్చని పొలాల్లో విషాన్ని చిమ్మే రసాయన కంపని నీ, రేవంత్ రెడ్డి సర్కార్ తెచ్చిందని, ఈ నిర్ణయాన్ని లగచేర్ల రెతులు, వారికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ పోరాటాము చేసిందని వారికి మద్దతుగా పార్టీ నాయకులు నిలబడ్డారని, గుర్తు చేశారు. జిల్లా పోలీస్ అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసం ఒంటెద్దు పోకడలు పోయి, తప్పుడు కేసులు బనాయించి, విచారణ చేయకుండానే, రైతులను అన్యాయంగా జైళ్ళకు పంపిందని గుర్తు చేశారు. రెతులు పార్మా సిటికి భూములు ఇవ్వమని మొదటినుండే చెపుతున్న వినకుండా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలవంతంగా పేదల భూములను లాక్కోవాలని చూసిందని, తమ భూములను వదులుకోవడానికి ఇష్ట పడని రెతులు, అధికారులపై, ప్రభుత్వంపై, తిరగ బడ్డారని గుర్తు చేశారు. ఒక్క సంవత్సరంలోనే రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కూడగట్టుకుందని అన్నారు. రాబోవు రోజుల్లో ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేదని హెచ్చరించారు. లగచర్ల భూముల్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీస్కోగూడదని నిర్ణయం చేయడం శుభ పరిణామమన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత


- ఆర్బిఎల్ ఎండి శ్రీనివాస్ రెడ్డి



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బిఎల్ ఎండి శ్రీనివాస్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29)ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆర్బిఎల్ ఎండి బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో మండుల శంకర్ గృహంలో ఏర్పాటు చేసిన ఉమామహేశ్వర వ్రతంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ రెడ్డి, ఆనందం, రఘుగౌడ్, రఘు, రామచంద్రయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పరాయి పాలకుల చేతిలో తెలంగాణ ప్రజలు నలిగిపోతున్న తరుణంలో కేసీఆర్ తెలంగాణ వచ్చుడు, కేసీఆర్ సచ్చుడో అని నినాదం ఇచ్చి అమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రం సాధించేదాకా దీక్ష విరమించనని ప్రకటించడంతో ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగసిపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని అదే రోజును దీక్షా దివాస్ దినంగా ప్రకటించుకోవడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, రాందాస్ నాయక్,మఠం రాజశేఖర్,పాల నరసింహులు,ఎల్చటి శివకుమార్,లక్ష్మయ్య, సుధీర్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- డి.ఐ గంగాధర్, ఎస్.ఐ హారిక



మొక్కలు నాటుతున్న డిఐ గంగాధర్, ఎస్సై హారిక

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 29): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శామీర్ పేట డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్.ఐ హారిక పేర్కొన్నారు. మూడు చింతలపల్లి మండలం జగంగూడ గ్రామ పరిధిలోని నిక్ మార్ కాలేజీ వద్ద శుక్రవారం యునైటెడ్ వే ఎన్జీవోస్ మరియు డెలాయిట్ కంపెనీ ఉద్యోగులు సంయుక్తంగా పది వేల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డి.ఐ గంగాధర్, ఎస్.ఐ హారికలు వారితో పాటు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతోంది. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం మన అందరి బాధ్యత, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఎన్జీవోస్ ప్రతినిధులు, డెలాయిట్ కంపెనీ ఉద్యోగులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ సహకారాన్ని అందించారు.

# దీక్ష... దివస్ కార్యక్రమం



● స్వరాష్ట్రం కోసం సమర శంఖం పూరించిన రోజు... ● తెలంగాణ సాధన క్రమంలో చావో .. రేవో అంటూ.. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను ప్రతిబింబించిన రోజు.. ● చరిత్ర గతిని మలుపు తిప్పిన.... ఉద్యమ సారధి కేసీఆర్ ● బడంగ్పేట్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి నాయకులు

బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 29): బడంగ్పేట్ కార్పొరేషన్ భారత్ రాష్ట్ర సమితి కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్ స్థానిక కార్పొరేటర్లు తోపాటు సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి దీక్ష.. దివస్ కార్యక్రమాన్ని కార్పొరేషన్ పార్టీ కార్యాలయంలో నందు విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దీక్షలో పాల్గొని 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈరోజు దీక్ష..దివస్ కార్యక్రమాన్ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీసు వద్ద గులాబీ జెండాను అవిష్కరించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్ర దం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు తో పాటు స్థానిక కార్పొరేటర్లు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ అని, స్వరాష్ట్రం కోసం సమర శంఖం పూరించిన రోజు అని కొనియాడారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల అకాంక్షలను ప్రతిబింబించేలా తెలంగాణ సాధన క్రమంలో చావో రేవో అంటూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమర శంఖం పూరించిన రోజుని దీక్ష దివస్ కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి నాయకులు పలువురు నేతలు కలిసి గులాబీ జెండాను ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి,పెద్దబావి శ్రీనివాసరెడ్డి, యాతం పవన్ కుమార్,నాయకులు బిమిడి జంగారెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జెనిగ శ్రీనివాస్ యాదవ్,గౌరీ సాయికుమార్,పుట్టగొల్ల సంతోష్ కుమార్, అభిమానులు యువకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్న్యూస్ (నవంబర్ 29)ః ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సిడిఎంఎ ప్రధాన కార్యాలయం నుండి పురపాలక పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవి ప్రజాపాలన విజయోత్సవాలపై అదనపు కలెక్టర్లు, మెప్మా పీడీలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన విజయోత్స వాలపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ... ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3వ తేదీన జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిల్లో సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా విద్యుత్తు దీపాలతో ప్రధాన కూడళ్ళు, కార్యాలయాలను అలంకరించాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాల గ్రూపులకు రుణాల చెక్కులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్య, బలరాం నాయక్, టౌన్ మిషన్ కోఆర్డినేటర్లు వెంకటేష్, రాజేంద్రప్రసాద్, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

# షామీర్పేట్ పోలీసుల చర్యతో గంజాయి రవాణా గుట్టు రట్టు



షామీర్పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః షామీర్పేట్ పోలీసులు శుక్రవారం రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు కీసర నుండి సర్వీస్ రోడ్ మీదుగా తుర్కపల్లికి గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు షామీర్పేట్ రోటరీ వన్ వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించారు.పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరిని పోలీసులు వెంటనే పట్టుకొని వారి దగ్గర ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా, ఆరు కిలోల డ్రై గంజాయి బయటపడింది.

**విచారణలో వివరాలు:**

పట్టుబడిన వారు రాజు సీల్ (మల్కానగిరి జిల్లా, ఒడిశా) మరియు షేక్ సైదులు (తుర్కపల్లి గ్రామం) అని తేలింది. తమ విలాసవంతమైన జీవితం కోసం వచ్చే జీతం సరిపోక గంజాయి రవాణాలో నిమగ్నమయ్యామని వారు అంగీకరించారు. రాజు సీల్ ఒడిశాలోని ఏజెన్సీ ప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, షేక్ సైదుతో కలిసి ఇక్కడ అధిక ధరకు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.ఈ అక్రమ రవాణాను షామీర్పేట్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్సై దశరథి మరియు వారి సిబ్బంది విజయవంతంగా అడ్డుకున్నారు.షామిర్పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

## రాములు యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి




పెద్దెవుల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః జనగామ మాజీ సర్పంచ్ పి. రాములు యాదవ్ మరణవార్త విన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గ్రామానికి చేరుకొని రాములు యాదవ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాములు యాదవ్ భార్య అనిత, కూతుళ్లు,ప్రియాంక, దక్షిణ ప్రియ,పావని,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాములు యాదవ్ తో తమకున్న సన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుని ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారువారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలిచి వారిని ఆదుకుంటా మని మహేందర్ రెడ్డి తెలిపారు.

## ఇండస్ట్రియల్‌పార్క్ భూ సేకరణ అధికారిగా తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (నవంబర్ 29)ః వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లోని పోలేపల్లి, హకీంపేట్, లగచెర్ల గ్రామాలలో మల్టి పర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ నెలకొల్పుటకు గాను టిజిఐఐసి వారి ప్రతి పాదనల మేరకు తాండూర్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ను భూ సేకరణ అధికారిగా నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు గ్రామాల పరిధిలో Multi purpose Industrial Park TGIIC డిపార్ట్మెంట్ ద్వారా నెలకొల్పుటకు గాను గజిట్ నోటిఫికేషన్ ను సబ్ కలెక్టర్/ భూ సేకరణ అధికారి, తాండూరు డివిజన్ వారు జారీ చేయడం జరిగినదని తెలిపారు.

# బీజేఎంసీలో స్వీపింగ్ పనులను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్ చంద్ర

గండిపేట్, మేజర్న్యూస్ (నవ ంబర్ 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మెయిన్ రోడ్డుపై స్వీపింగ్ పనులను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 11 వ డివిజన్లలో దర్గా ఖలీజ్‌ఖాన్, 20 వ డివిజన్‌లలో వికాస్‌నగర్‌లలో పారిశుద్ధ్య నిర్వాహణ పనులను కమిషనర్ శరత్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో సానిటేషన్‌ను చొరవతో చేపడుతున్నామన్నారు. ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహనకల్పిస్తే నిర్వాహణపై దృష్టి పెట్టామన్నారు. తడి పొడి చెత్తను ప్రజలు వేరుచేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్లు నరేందర్, నవీన్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

# తిరుగుబాటుతో దిగోచ్చిన కాంగ్రెస్ సర్కార్

● సర్కారకు భంగపాటు తప్పదు

● మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్, మేజర్న్యూస్ (నవంబరు 29): అనాలోచిత నిర్ణయాలు తీసుకుని రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోగా రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగించిందని, ప్రజల తిరుగుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల భూముల సేకరణ విషయంలో దిగివచ్చిందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి ప్రజల మన్ననలు పొందాలని సూచనలు చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, వారికి మద్దతు తెలిపిన వారిపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేసి, అక్రమంగా అరెస్టులు చేసి జైలులో ఉంచిన నాయకులను, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు అన్ని వర్గాలకు అండగా ఉంటారన్నారు. రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేఖ కార్యక్రమాలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్న విషయం ప్రభుత్వం గ్రహించాలని సూచించారు.

# దీక్షా దివస్‌లో గందరగోళం



వికారాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః

తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ లో గందరగోళం ఏర్పడింది. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తన ప్రసంగం ప్రారంభంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేరు ఎక్కడ కూడా ప్రస్తావించకపోవడంతో కొడంగల్ బిఆర్ఎస్ కార్యకర్తలు ఎదురుతిరిగారు. జై తెలంగాణ అంటూ నినాదాలు చేసుకుంటూ స్టేజి దగ్గరికి వచ్చారు. ఈ విషయంలో వెంటనే క్షమాపణ చెప్పాలని కోరడంతో వెనక్కి తాగిన ఆనంద్, ముందుగా స్టేజిపై ఉన్న నాయకుల పేర్లు మాత్రమే పిలవడం జరిగిందని, నరేందర్ రెడ్డి గురించి చివరలో చెబుదాం అనుకున్నానని అన్నారు. ఈ విషయంలో మీరు ఇబ్బంది పడి ఉంటే నన్ను క్షమించాలని కోరారు. దాంతో సమస్య సద్దుమణిగింది.

# 13 కొనుగోలు కేంద్రాల ద్వారా 726 మంది రైతుల ధాన్యం కొనుగోలు చేశాం

- 499 మంది రైతుల ఖాతాలో డబ్బులు జమా చేశాం
- తాండూరు డీసీఎంఎస్ ఇన్చార్జీ ఎల్లప్ప



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29)ః వరి ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేందుకు నియోజకవర్గంలో 13 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తాండూరు డీసీఎంఎస్ ఇన్చార్జీ ఎల్లప్ప తెలిపారు. తాండూరు మండల పరిధిలో తాండూరు డీసీఎంఎస్ గోదాంతోపాటు చెంగోల్, బెల్కటూర్, గోనూరు, యాలాల మండల పరిధిలో రాస్నం, దేవనూరు, బెన్నూరు, లక్ష్మీనా రాయణపూర్, తిమ్మాయిపల్లి, జుంటుపల్లి, పెద్దేముల్ మండల పరిధిలో మంబాపూర్, జనగాం, బషీరాబాద్ మండల పరిధిలో కాశీంపూర్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకంగా సన్నవడ్లు కొనుగోలు చేసేందుకు తాండూ రు మండల పరిదిలో బెల్కటూర్, యాలాల మండల పరిధిలో యాలాల, బషీరాబాద్ మండల పరిధిలో కాశీంపూర్, పెద్దేముల్ వ మండల పరిధిలో మంబాపూర్లో సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు అన్ని కేంద్రాల ద్వారా మంది రైతుల వద్ద నుంచి 98,101 బస్తా ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. 35,640 క్వింటాళ్ల 40కిలోలు కొనుగోలు చేసినట్లు పే ర్కొన్నారు. ఒక్క తాండూరు మండలంలోనే 4,100 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిలో 499 మంది రై తులకు వారి ఖాతాల్లో డబ్బులు జమా చేయడం జరిగిందన్నారు. మరో 225 మంది రైతులకు 3 నుంచి 4రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమా చేయడం జరుగుతుందన్నారు. అయితే సన్నరకాల వడ్లను కొనుగోలు చేసే కొనుగోలు కేంద్రం వద్ద ప్యాడీ క్లీనర్ మిషన్ వరి ధాన్యం శుభ్రం చేసే యంత్రం ద్వారా వడ్లను శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. శుభ్రం చేసిన వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే ప్రధానంగా రైతులు సన్నరకాలను కొనుగోలు కేంద్రాలకు ఆశించిన స్థాయి లో సన్నరకం తీసుకురావడం లేదన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2వేల 320ల తోపాటు రూ. 500లు బోనస్ అందిస్తు -న్నామని, దొడ్డురకం ధాన్యానికి దొడ్డ రకం ధాన్యానికి రూ. 2,320లు లెక్కన రైతుల ఖాతాలో జమా చేయడం జరుగు తుందన్నారు. ఆయన వెంట డీసీఎంఎస్ ప్రతినిధి భాస్కర్, రైతులు ఉన్నారు.

# మధ్యాహ్నా భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో మహేష్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 29)ః జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం దోమ మండల పరిధి లోని ప్రతి పాఠశాలలను మధ్యాహ్నం భోజనము మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలన నిమిత్తం మండల ఫుడ్ కమిటీ లో తహసిల్దార్ పురుషోత్తం,ఎంపీడీవో మహేష్ బాబు,ఎంఈఓవెంకట్, త్రిసభ్య కమిటీగా వ్యవహరించవలసిందిగా ఆదేశించడం జరిగినది. అందుకుగాను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ లో మధ్యాహ్నా భోజనం ను సరఫరా కాబడిన బియ్యమును, మెనూ ప్రకారం చేయబడిన వంటలను పరిశీలిం చి విద్యార్థిని, విద్యార్థినీలతో భోజనం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్ బాబు, ఎంపీవో సోమలింగం, మండల విద్యాధికారి వెంకట్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వికారాబాద్ గడ్డ పైకేసీఆర్ తోనే తెలంగాణ సిద్ధి...

- దీక్ష దివస్ జిల్లా ఇన్చార్జి నవీన్ కుమార్ రెడ్డి



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(నవంబర్ 29)ః బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆనాడు ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదని, కెసిఆర్ దృఢ సంకల్పంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించిందని వికారాబాద్ జిల్లా దీక్ష దివస్ ఇన్చార్జి,మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ అమర వీరుల స్థూపానికి నివాళ్లు అర్పించారు. సమావేశానికి ముందు తెలంగాణ అమర వీరులకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. దీక్ష దివస్ సమావేశం ప్రారంభ సమయంలో అందరి పేర్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ పిలువగా ,కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి పేరు చెప్పక పోవడంతో కొడంగల్ బిఆర్ఎస్ నాయకులు స్టేజ్ దగ్గరకు వచ్చి జిల్లా అధ్యక్షులు ఆనంద్ ను నిలదీశారు. ఆనంద్ సర్ది చెప్పడంతో సద్దుమణిగింది.

ఈ సందర్భంగాదీక్ష దివస్ జిల్లా ఇన్చార్జి,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....కెసిఆర్ లేకుంటే తెలంగాణ ఎక్కడిది? తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పెట్టీ ఉద్యమాలను ముందుండి నడిపించారని అన్నారు. కెసిఆర్ 2001 లో టిఆర్ఎస్ పార్టీ పెట్టీ ఎమ్మెల్యే గా ఎంపీలుగా గెలిచి పదవులను తునప్రాయంగా వదిలేశారని అన్నారు. రేవంత్ రెడ్డి కూడా మహబూబ్ నగర్,వికారాబాద్ జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యే సీట్లను రాజీనామా చేసి మళ్ళీ గెలిపించుకోవాలని సవాళ్లు విసిరారు. తల్లిదండ్రుల వంటి కెసిఆర్ వల్లే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని,రేవంత్ రెడ్డి తో ఉద్యమ కారులకు అన్యాయమే ఉంటుందన్నారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోణి అని మండిపడ్డారు. లగచర్ల ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేశారని,రైతుల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడం తగదని అన్నారు. లగచర్ల సంఘటనలో రైతులు విజయం సాధించారని,భూ సేకరణ నిలిపివేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వెంట ప్రజలు ఉన్నారని,నాయకులు మరింత ఉతేజంతో పని చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే జనవరి,ఫిబ్రవరిలో బిఆర్ ఎస్ కమిటీలు వేస్తామని అన్నారు.

తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ...29 నవంబర్ 2009 తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజన్నీ,కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో దీక్ష కెసిఆర్ చేపట్టారన్నారు. చావు నోట్ల తల పెట్టీ కెసిఆర్ తెలంగాణ సాధించారని,తెలంగాణ భవిష్యత్ ను మార్చిన విధాత కెసిఆర్ అన్నారు. మన తెలంగాణ ప్రజలు నీళ్ళు,నిధులు,నియామకాలు అనుభవిస్తునమంటే అది కెసిఆర్ పుణ్యమని,అలుపెరగని నాయకుడు కెసిఆర్ అని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని ధ్వజమెత్తారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దామగుండము ను మోడీకి,లగచర్ల ను అల్లుడికి దారాదత్తం చేశారన్నారు. ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి చరిత్రకు,జిల్లాకు అన్యాయం చేశారని,సొంత తమ్ముడిని నట్టేట ముంచారన్నారు. బిఆర్ఎస్ నాయకులు సమిష్టిగా ఉండి మళ్ళీ పోరాటాల బాట పట్టాలని పిలుపునిచ్చారు.

మాజీ పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ....కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,ఎన్నో పోరాటాల ఫలితమే తెలంగాణ అన్నారు. కెసిఆర్ స్ఫూర్తితో ఉద్యమాలు నడించిదని పేర్కొన్నారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి రైతుల పక్షాన ఉంటే అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. రైతుల తరుపున బిఆర్ ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యమౌళిక వసతుల కల్పన చైర్మన్ నాగేందర్ గౌడ్,మాజీ బీసీ కార్పొరేషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్,మైనార్టీ నాయకులు గయాజ్,నాయకులు మధుకర్ రెడ్డి,పాండు,రాం రెడ్డి,గోపాల్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 29)ః విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దోమ మండల ఎంఈవో వెంకట్,కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్ అన్నారు. శుక్రవారం దోమ మండలపరిధి లోని మెట్టుగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా దోమ మండల ఎంఈవో వెంకట్ పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులె ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా దోమ మండల ఎంఈవో వెంకట్ మాట్లాడుతూ....ఉపాధ్యాయుని పాత్ర క్లిష్టమైనదని, సమాజాభివృద్ధికి కీలకమని, నేటి విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని తెలుసుకుంటారని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రాకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో మైనారిటీలపైనే ప్రేమనా ...

- బంగ్లా దేశ్‌లో మైనారిటీలపై దాడులు కనపడవా
- సెక్యులర్ పార్టీలు నోరు మెదపరేం
- బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా హిందూ సంఘాల నిరసన

వికారాబాద్ మేజర్ మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః బంగ్లాదేశ్‌లో హిందువుల పై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం వికారాబాద్ పట్టణంలో బంగ్లా హిందువుల కు మద్దతుగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ కుమార్ , శ్రీదర్ రెడ్డి, నరోత్తం రెడ్డి , అంజిరెడ్డి లు మాట్లాడుతూ ఏ దేశంలో అయితే మైనారిటీలు సంతోషంగా ఉంటా రో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందని నిత్యం వేదికల మీద చెప్పే కమ్యూనిస్టులు , సెక్యులర్ పార్టీల నాయకులకు బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల పై జరుగుతున్న మారన కాండ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ హిందువుల పై జరుగుతున్న దాడులు చూసైనా హిందూ సమాజం మారక పోతే భవిష్యత్తులో హిందువుల బతుకు ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. హిందూ



సమాజం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో అంజిరెడ్డి, యాదగిరి , శివరాజ్ ,అనిల్ యాదవ్ , చెరన్ రెడ్డి , సాయి క్రిష్ణ ముధిరాజ్ , శ్రీనివాస్ గుప్తా, సిద్ధు, రాజేందర్ గౌడ్ , సాయి గౌడ్ , కరణం కిషోర్, శనిగరం నరేందర్ రెడ్డి , మహందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడెంపల్లి షకీల్ మలక్ పేట్ నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియామకం



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 29)ః మండల పరిధిలోని బడెంపల్లి గ్రామానికి చెందిన షకీల్ శుక్రవారం మలక్ పేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ సంఘాల పరిగి మండల అధ్యక్షులు బడెంపల్లి భాస్కర్, బడెంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచెలి రాజు, దోరెపల్లి బాబు షకీల్‌ని ఆయన స్వగ్రామం బడెంపల్లిలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పమాలధారణ భక్తులకు సీనియర్ జర్నలిస్ట్ అన్నదానం

## జర్నలిస్టు ఖాజాపాషను అభినందించిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి







నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 29):నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారణ చేపట్టిన అయ్యప్ప భక్తులకు శుక్రవారం సీనియర్ జర్నలిస్ట్ ఖజాపాషా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాలధారణ భక్తులు, జర్నలిస్టుతో కలిసి అయ్యప్పకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మాలధారణ భక్తులకు ఖాజా పాషతో కలిసి అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని, జర్నలిస్టు ఖాజాపాషను మాలధారణ భక్తులు, ఆలయకమిటి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జర్నలిస్టు ఖాజా పాష ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మాజీ జడ్‌పిటిసి తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ మాజీ జడ్‌పిటిసి వెంకటరామరెడ్డి, షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహులు, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్. చంద్రపాల్ రెడ్డి, నాయకులు భార్గవ్ కుమార్ రెడ్డి, జంగారి రవి,రాములు, చించేటి కృష్ణగౌడ్ శ్రీకాంత్‌గౌడ్ ,రవీందర్ గౌడ్, జర్నలిస్టులు హరిజీవన్, రమేష్‌కుమార్, రంగనాథ్, సంజీవ్‌కుమార్, మధుసూదన్ గౌడ్ రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్,చంద్రశేఖర్, అయ్యప్ప మాలధారణ భక్తులు, ఆలయకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు దీక్షా దివస్

## ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్




కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 29): స్వరాష్ట్రకోసం తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా నవంబర్ 29,2009 సంవత్సరంలో ఆమరణనరహారదీక్ష ప్రారంభించి రోజు తెలంగాణ చారిత్రక రోజుగా నిలిచిపోతుందని ఏఎంసీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ తెలిపారు. దీక్ష దివస్‌ను పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణలో సబ్బండ వర్గాలు అండగా నిలిచి కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. దీక్ష దివస్ స్ఫూర్తిని జ్ఞాపకాలను, పోరాటాలను పలువురు నెమరు వేసుకుంటున్నారని,ఇదే దీక్షతో బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేశామని తెలిపారు. 2009 నవంబర్ 29 చేపట్టిన అమరణ నిరహార దీక్షకు కారణమైందని, డిల్లీ పీఠం దద్దరిల్లి దేశాన్ని కుదిపేసిందని పేర్కొన్నారు. ఆ ఘటనతో డిసెంబర్ 9 న ఆనాటి ఆహోమంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన చేశారన్నారు. పోరాటి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో 10 ఏళ్ళ పాలన ద్విగిజయంగా సాగిందన్నారు. దేశ ంలో ఏరాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలను అమలు చేస్తు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. వ చ్చే ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పూర్వవైభవ స్థితికి వస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ ఎంపీటీసీలు తాండ్ర ఇందిర, కాకి రాములు, మాజీ డైరెక్టర్లు సామ ప్రకాష్‌రెడ్డి, దేవిలాల్ నాయక్, మండల ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు గణేష్, దేవేందర్, కార్యాలయ కార్యదర్శి బర్కం వెంకటేష్, ఎస్సీసెల్ అధ్యక్షులు గుయ్యని సామయ్య, సోషల్ మీడి కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, అంజద్, హన్మంత్‌రెడ్డి,గణేష్, ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయాలి : మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కందుకూరు మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు వస్తున్న ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క జంగారెడ్డి కోరారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... శనివారం ఉదయం 11:45 గంటలకు మం డలంలోని నేదు నూరు జడ్పీ రోడ్డు నుండి మద్దెల కుంట తండా వరకు 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జంగారెడ్డి తెలిపారు.

# రైతు సంక్షేమంతో అభివృద్దిలో దేశానికే ఆదర్శం

## ★జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 29): రైతు సంక్షేమంతో అన్నదాతల అభివృద్దిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్, నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... తెలంగాణ రాష్ట్ర దేశానికి ఆదర్శంగా నిలిచేలా అధికారంలోకి వచ్చి సంవత్సరంలో వివిధ పథకాల ద్వారా 54,280 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే రైతుల కోసం ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేసిందని కేవలం 27 రోజుల్లో 22 లక్షల మంది రైతులకు దాదాపు 17,869 కోట్ల రూపాయల ఋణమాఫీ చేసిందని వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకాన్ని నిరాటకంగా కొనసాగించిందని, ఉచిత విద్యుత్‌కు 10,444 కోట్ల సబ్సిడి కింద చెల్లిందన్నారు. ప్రస్తుత వానాకాలంలో సీజన్‌లో 2320 మద్దతు ధరతో పాటు సన్నాలకు 500 బోనస్ ఇస్తుందని కప్పాటి పేర్కొన్నారు. 66 లక్షల ఎకరాలలో గతంలో ఎన్నడు లేని విధంగా 153 లక్షల దిగుబడి వచ్చిందని పాండురంగారెడ్డి తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు కేసీఆర్

## దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 29):గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ అన్నారు.దీక్ష దివాస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు పాల్గొని కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కష్టపడి, ఆమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. గడిచిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపి, చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఆరిఫ్ అలీ, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయితీపై సూక్ష్మ సేధ్య పరికరాలు

## – ఉద్యానవనశాఖ అధికారిణి సౌమ్య

కద్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): రాష్ట్ర ప్రభుత్వం పట్టు పరిశ్రమకు సంబంధించిన పంటల సాగుకు ఉద్యానవనశాఖ ద్వారా రాయితీపై సూక్ష్మ సేద్యపరికారాలను అందిస్తుందని ఉద్యానవనశాఖ అధికారిణి సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగ్గా స్పింక్లర్ సెట్ లను 75% రాయితీపె అందిస్తుందని, ఇందుకు గాను రైతు 7500 రూపాయలను డిడి రూపంలో రైతు వాటాగా ప్రభుత్వానికి చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా డ్రిప్పుపై ఎస్సీ ఎస్టీ రైతులకు 100% రాయితి, ఇతర రైతులకు 80 నుండి 90 శాతం రాయితీ లభిస్తుందని ఆమె వివరించారు. ఈ అవకాశాన్ని మండల రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారి సౌమ్య కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఉపాధ్యాయుల సంపాదిత సెలవుల ప్రొసిడింగ్ ఇవ్వాలి

## ★ఎంఈవోకు వినతిపత్రం అందించిన టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షుడు రవి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 29): పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు ఇచ్చే విధంగా ప్రొసిడింగ్ ఇవ్వాలని మండల టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈవో నర్సింహకు వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయులకు గత సంవత్సరం 2023 కి సంబంధించిన వారి పిల్లలకు ఎడ్యుకేషన్ ఫీజ్ రియంబర్స్‌మెంట్ ప్రొసిడింగ్ ఇచ్చి ఉపాధ్యాయులకు తోడ్పాటును అందించాలని ఈసందర్భంగా ఎంఈవోను కోరినట్లు తెలిపారు. అందుకుగాను ఎంఈవో సానుకూలంగా స్పందించినందుకు సంఘ బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటీఫ్‌నాయకులు నజీర్, లక్ష్మణ్ నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయాలి

## ★ మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 29): కందుకూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేయుచున్న రాష్ట్ర ఐటీ శాఖ , రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వైస్ ఎంపీపీ పత్రిక ప్రకటనలో తెలపుతూ.... సుమారు రూ.17 కోట్ల రూపాయలతో శనివారం ఉదయం 9 గంటలకు మండలంలోని దెబ్బడగూడ,కొలనుగూడ, గఫూర్‌నగర్ నుండి జైత్వారం, నేదునూర్ జడ్పీ రోడ్డు నుండి మద్దెల కుంట తండా వరకు బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఈసందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టీ. రఘునాథస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ ఎచ్ఓ రఘునాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్,29):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా స్థాయి సలహా కమిటీ (డిఎల్ఏసి) ఛైర్మన్ డాక్టర్ టీ. రఘునాథ స్వామి శుక్రవారం రోజు డీఎల్ఏసీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భధారణ పూర్వ మరియు గర్భస్రవ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం 1994 – రూల్స్ 1996 (పిసిపిఎన్ డిటి) అమలుపై ప్రధాన చర్చ జరిగింది.సమావేశంలో కొత్త అల్ట్రాసౌండ్ సోనోగ్రఫీ కేంద్రాలు, జన్యు సలహా కేంద్రాలు, జన్యు ప్రయోగశాలలు, ఇమేజింగ్ కేంద్రాల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు పరిశీలించగా, ఇప్పటికే ఉన్న కేంద్రాల పునరుద్ధరణలపై కూడా చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్. రఘునాథస్వామి మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చేసే ప్రక్రియలు చట్టరీత్యా నేరం. అబ్బాయి లేదా అమ్మాయి లింగ ఎంపిక నిషేధించబడింది. ఎవరైతే ఈ నిబంధనలు ఉల్లంఘిస్తారో, వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఘాటుగా హెచ్చరించారు. పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం, డయాగ్నస్టిక్ టెక్నిక్‌లను చట్టబద్ధమైన అవసరాలకు మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.సమావేశంలో డాక్టర్. గురు భార్గవ్ (శిశువైద్యుడు), డాక్టర్. స్వర్ణలత (గైనకాలజిస్ట్), డాక్టర్. డి. స్వర్ణలత (జన్యు శాస్త్రవేత్త), హైమవతి (ఎన్జీఓ ప్రతినిధి) పాల్గొన్నారు. డియల్యేసి సిఫారసుల మేరకు కొత్త కేంద్రాలు, పునరుద్ధరణల దరఖాస్తులను ఆమోదించారు. చట్టాన్ని మరింత బలంగా అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. డాక్టర్. రఘునాథస్వామి ప్రజలకు హెచ్చరికగా, లింగ నిర్ధారణ చట్ట ఉల్లంఘన మాత్రమే కాదు, సమాజానికి ముప్పు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి చట్టరీత్యా శిక్ష తప్పదు అని తెలిపారు.

# అన్నదాతల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అగ్ర పీఠం

## ఏఎంసీ చైర్మన్ నరసింహులు



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఏఎంసి చైర్మన్ నరసింహులు యాదవ్

యాదవ్‌శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 29): అన్నదాతల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అగ్ర పీఠం వేస్తుందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమానికి మూడు చింతలపల్లి మండల కేంద్రం మరియు ఉద్దెమర్రి గ్రామాల నుండి బయలుదేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదాతల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధానం. రేవంత్ ప్రభుత్వం రైతులను గుండెల్లో పెట్టుకొని చూస్తోంది. ఇంత చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శించడం సరికాదు. ఇకనైనా ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దెమర్రి గ్రామ మాజీ సర్పంచులు దోసకాయల వెంకటేష్, బాల్ నరసింహ, రైతు సంఘం అధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి, తుం వేణుగోపాల్ రావు, మాజీ వార్డు సభ్యులు రాజేంద్రప్రసాద్, జెర్రిపోతుల నర్సింలు, మూడు చింతలపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వంగా భూపాల్ రెడ్డి, రైతు నాయకులు జనార్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై తమ మద్దతు ప్రకటించారు.

# మత్తుతో విద్యార్థుల భవిష్యత్తు చిత్తు కావొద్దు

- మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపట్ల తస్మాత్ జాగ్రత్త
- విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఏసిపి చక్రపాణి



విద్యార్థులకు పలు సూచనలు చేస్తున్న ఏ సి పి చక్రపాణి

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 29): మత్తుతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు చిత్తు కావొద్దని మల్కాజ్గిరి ఎసిపి చక్రపాణి అన్నారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసుల అ ధ్వ ర్య ం లో శుక్రవారం మహాత్మజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహణా సదస్సు కార్యక్రమానికానికి మల్కాజిగిరి ఏసీపీ ఎస్.చక్రపాణి హాజరై విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాల పై అవగాహణ కల్పించారు. అనంతరం ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ.. విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ మత్తుపానీయాలు మత్తు పదార్థాలను బానిసలై పోతే వారితో పాటు తమను నమ్ముకున్న తల్లిదండ్రుల భవిష్యత్తు కూడాఅంధకారం అవుతుందని స్పష్టం చేశారు. యువత మాదక ద్రవ్యాలు




సేవించడం వల్ల సమాజాన్ని సైతం ప్రాభావితం చేస్తుందని హెచ్చరించారు. విద్యాసంస్థల నిర్వాహకులు తను విద్యార్థుల కార్యకలాపాలపై కన్నేసి ఉంచాలని, ఈ దురాలువాట్లను నియంత్రించడంలో గురువుల పాత్ర చాలాకీలకమని అన్నారు.తమపిల్లల ప్రవర్తనా తీరు తెన్నులను గమనించడంలో తల్లిదండ్రుల పై కూడా అత్యంత భాధ్యత అవసరమని పేర్కొన్నారు.

సరదాగా మొదలైన వ్యసనాలు మధ్యం, ఆన్లైన్ జూదం , గంజాయి, డ్రగ్స్ కి భానిసలౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువులపై కాకుండా చెడు వ్యసనాలపై దృష్టిపెడితే ద్రోహులుగా సహజంలో ముద్ర పడటమే కాకుండా కఠిన శిక్షలు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.దేశ భవిష్యత్తు భావితరాల పైన ఉన్నదని విద్యార్థులను చైతన్య పరిచారు. మాదకద్రవ్యాల నివారణకోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఉక్కుపాదం మోపుతుందని చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని అన్నారు.అనంతరం విద్యార్థలతో కలిసి సహాపక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి పోలీస్ సిబ్బంది. ఉపాధ్యాయులు తదితరులు.

# మృతురాలి కుమారున్ని పరామర్శిస్తున్న మహేందర్‌రెడ్డి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన
- ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): మండల పరిధిలోని ఖురు కొత్లాపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల నవీన్‌రెడ్డి తల్లి పట్లోళ్ళ అరుణమ్మ హఠాన్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి శుక్రవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని ఎరామర్శించా రు. మృతురాలి కుమారులు ప్రవీణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, కుటుంబ సభ్యులు శంకర్ రెడ్డి తదితరులను మహేందర్రెడ్డి ఓదార్చారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కరణం



పురుషోత్తంరావు, మాజీ సర్పంచ్ బలవంత్రెడ్డి, మాజీ కౌన్సిలర్ అబ్దుల్ ఖవి, బీదర్ రాజశేఖర్, గ్రామ నాయకులు ఉన్నారు.

# వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలి

- రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్ రావు పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న గరికె ఉపేందర్ రావు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 29) డిసెంబర్ 1న నిర్వహించే వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గరికె ఉపేందర్ రావు పిలుపునిచ్చారు. తూము కుంట మున్సిపాలిటీలోని వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమ్మేళనం మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీలోని మొగుళ్ళ వెంకటరెడ్డి గార్డెన్స్‌లో డిసెంబర్ 1న రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల వీఆర్వోలు భారీగా తరలి రావాలని ఆయన కోరారు.సమ్మేళనం ద్వారా వీఆర్వోల మధ్య స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించి, సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివి. మోహన్, జిల్లా అధ్యక్షుడు దేశ్పాండే ప్రకాష్ రావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాణిక్యం, జిల్లా బాధ్యులు కనుక సత్యం, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు టీఎం ఎం కిషోర్ కుమార్, నాయకులు మన్నే గణేష్, లక్ష్మణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నం భోజనం మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు కుణాత్మక విద్యను బోధించాలని ఎంపీడీవో విజయలక్ష్మి తాసిల్దార్ ప్రాథమిక ఆరోగ్యశాఖ అధికారి ఎంపీఓ యాదగిరి సూచించారు. శుక్రవారం మోమిన్ పేట్ మండలం పరిధిలోని ఎంకతల ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన విధులను విద్యాశాఖ విడుదల చేస్తున్నారని సూచించారు ప్రైవేట్ పాఠశాల కు దీటుగా నడిపేందుకు ఉచిత పాఠ్య పుస్తకాలు ఏకరూప దుస్తులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నెలకొల్పి పాఠశాలలో అవసరమైన వసతులతొ పాటు డిజిటల్ పాఠాలు బోధించే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపట్టిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ యాదగిరి పంచాయతి కార్యదర్శి ఆర్ నర్సింలు ఎంఈఓ ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కళాయాత్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మెజర్ న్యూస్ (నవంబర్ 29): తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల రెండు బృందాలు శుక్రవారం "ప్రజా పాలన కళాయాత్ర" నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండలం మైసిరెడ్డిపల్లి, లింగాపూర్, రాజ బొల్లారం గ్రామపంచాయతీలు మరియు మూడుచింతలపల్లి మండలం లింగాపూర్ తండా, మూడుచింతలపల్లి, పోతారం గ్రామపంచాయతీలు కవరుచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రాజు, బాలేశు తదితరులు పాల్గొన్నారు. ఈ కళాయాత్ర పాటల ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజలలో చైతన్యం నింపడం మాత్రమే కాక, ప్రజల్లో విశేష స్పందనను సైతం రేకెత్తించింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తోంది.

# ప్రజలకిచ్చిన హామిల అమలులో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలం

**★కడ్తాల్‌లో నిర్వహించిన దీక్షా దివాస్‌లో తాజా మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): అసెంబ్లి ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలు మొదలు నోటికికొచ్చిన ఉచిత హామిలిచ్చి అమలుచేయడంలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందని కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ ఆరోపించారు.రైతుభరోసా ద్వారా ఎకరాకు 7500 చొప్పున యేడాదికి 15వేల రూపాయలు ఇస్తామని వానాకాలం పంటల సాగు ముగిసి యాసంగి పంటల సాగు ఆరంభమైనా దాని ఊసే ఎత్తడం లేదని, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలకు లక్షా నూటపదహారు రూపాయలతో పాటు తులం బంగారు ఇస్తామని గొప్పలు పలికి అమలుచేయకుండ ముఖం చాటేస్తున్న ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందని ఆయన విమర్శించారు. ప్రజసంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఎన్నికల ప్రచారం సందర్భంగా మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిలు, ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం దీక్షా దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిస్తే నేటి కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కార్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో రాష్ట్రంలోని ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో ఫెయిల్ అయిన సర్కార్ ఏదైనా ఉందంటే అది కేవలం రేవంత్‌రెడ్డి సర్కారే అని దశరథ్‌నాయక్ ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజలంతా మళ్లీ కేసిఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో కేసీఆర్ ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు దశరథ్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తమాధారం తాజా మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచులు తులసిరామ్ నాయక్, యాదయ్య, హరిచంద్‌నాయక్, శ్వేతాబునాథ్, భాగ్యమ్మ జంగయ్య, మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమౌళి, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు లక్ష్మణాచారి , నర్సింహ్మా, కృష్ణ, వెంకటేష్ , వినోద్, మహేష్, శ్రీను, అంజి, రమేష్, యాదయ్య, మల్లేష్, పవన్, జంగయ్య , రమేష్,సురేష్, శ్రీకాంత్, సాయి, అంజాద్, కృష్ణయ్య, పాండు, రాజు, గణేష్, లింగం, పవన్, వెంకటయ్య, మహేష్, రాజశేఖర్, సుమన్, జగన్, సక్రు, గణేష్, మురళి, భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య నాయిని బ్రాహ్మణులకు పిలుపు...!

- నాయిని బ్రాహ్మణుల సమస్యలు తీరుటకు 3న ధర్నా..
- మా వృత్తి మాకే కావాలి.. ఇతర కులస్తులు షాపులు పెట్టొద్దు
- పేదరిక నిర్మూలనకు నాయినీ బ్రాహ్మణులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి
- షాపులకు ఫ్రీ కరెంట్ జీవో అమలు చేయాలి
- నాయిని బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య



బాలాపూర్ మేజర్ న్యూస్ ( నవంబర్ 29): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య తమరీ సమస్యలు తీరటకు డిసెంబర్ 3న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కు నాయిని బ్రాహ్మణులకు పిలుపునిచ్చారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నంది హిల్స్ నాయిని బ్రాహ్మణ సంఘం సభ్యులందరికీ సమస్యలు తీరాలంటే ప్రతి ఒక్కరు మహా ధర్నా చేయాలని శుక్రవారం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ... ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధిక సంఖ్యలో మంగళవారం 10 గంటలకు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని ఆయన కోరారు. ఈ సందర్భంగా నాయిని బ్రాహ్మణ సంఘం సభ్యులందరికీ రాష్ట్రవ్యాప్తంగా నాయిని బ్రాహ్మణులకు భద్రత కొరకు 300 ఫీట్ల జీవో ను ప్రభుత్వం అమలు చేయాలి, మన షాపులకు ఫ్రీ కరెంట్ జీవో అమలు చేయకుండా బిల్లు కొడుతున్నారు. నాయిని బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి పేదరిక నిర్మూలన పోవుటకు సహాయపడాలి అన్నారు. మా వృత్తి మాకే కావాలి ఇతర కులస్తులు కార్పొరేట్ సంస్థలు షాపులు పెట్టుచున్నారు. అనాదిగా వస్తున్న నాయి బ్రాహ్మణ కులవృతి సంఘీయులకు ఉపాధి పోతున్నది ఇతరులు షాపులు పెట్టకుండా జీవో ప్రభుత్వం కల్పించాలి అని డిమాండ్ చేశారు. మన హక్కుల సమస్యల తీర్చుకోవడానికి మనందరం ఏకమై ఇందిరాపార్క్ వద్ద డిసెంబర్ 3న మహా ధర్నా విజయవంతం చేయాలని కార్పొరేషన్ నాయిని బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు కామోజీ తిరుపతయ్య సంఘం సభ్యులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆవదూత శ్రీనివాస్,రాజు,కార్యదర్శి కమిటీ రవీందర్,మధు, శేషు, శేఖర్, రవి, మహేష్, మురళి, సైదులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుపండుగను విజయవంతం చేయాలి

**– ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్**

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో ఈ నెల 30న నిర్వహిస్తున్న రైతు పండుగను విజయవంతం చేసేలా రైతులంతా కృషిచేయాలని ఆ మనగల్లు మండల వ్యవసాయాధికారి పి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. రైతుపండుగ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడటం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆమనగల్లు మండలం నుండి 20బస్సులలో రైతులు బయలుదేరడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రైతులని బస్సులో రైతుపండుగ ప్రదేశానికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నిగ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతుపండుగను విజయవంతం చేయాలని ఏ.ఓ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# మీర్పేట్ బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలోజ్యోతిరావు పూలే 134వ జయంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 29):మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం మీర్పేట్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాల వద్ద నిర్వహించారు. మహాత్మా గాంధీ పూలే విగ్రహానికి పూలమాలలు వేసే శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బహుజనులు మాట్లాడుతూ... పూలే సేవలు అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలు త్యాగాలు స్మరించుకుంటూ యువతి యువకులు ఈ సమాజాన్ని కాపాడే బాధ్యత మీపై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు పల్లె రంగయ్య, దళిత నాయకుడు రాజాలింగం, ఎస్టి రాష్ట్ర కార్యదర్శి రఘు, బీసీ డబ్ల్యూ అధ్యక్షులు దాసరి నరసింహ, దళిత నాయకుడు యాదగిరి, బీసీ డబ్ల్యూ నాయకులు మల్లికార్జున్, శంకరయ్య, మధు, దశరథ, బీసీ నాయకులు రవీందర్, పెండ్యాల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి నిర్మూళనకై డిసెంబర్ 2నుండి 15వరకు ప్రత్యేక కార్యక్రమం

**★వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమంలో సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్**






ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 29):కుష్టువ్యాధి నిర్మూళనలో భాగంగా డిసెంబర్ 2 నుండి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఆమనగల్లు కమ్యూనిటిహెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి కుష్టువ్యాధిగ్రస్థులు, అనుమానితులను గుర్తించేందుకు సర్వే గురించి వివరించారు. అదేవిధంగా మగవారికి కుటుంబనియంత్రణలో భాగస్థులను చేసేందుకు డిసెంబర్ 2న కందుకూరు ప్రభుత్వాసుపత్రిలో కోత, కుట్టు లేని వేసెక్టమీ ఆపరేషన్లు నిర్వహించడానికి క్యాంప్ ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పమాలధారణ అత్యంత పవిత్రమైనది

**– ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము**





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 29):నిష్టనియమాలతో చేపట్టే అయ్యప్ప మాలధారణ అత్యంత పవిత్రమైనదని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు , ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము అన్నారు. మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం అధృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ సన్నిదానంలో మాలధారణ చేపట్టిన అయ్యప్ప భక్తులకు శుక్రవారం పాపిశెట్టి రాము, శ్వేత దంపతులు తమ పెళ్ళిరోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా పాపిశెట్టి రాము, శ్వేత దంపతులు ఆలయానికి చేరుకొని మాలధారణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. అంతకుముందు అయ్యప్ప మాలధారణ భక్తులు పాపిశెట్టి రాము దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు బండ యాదయ్య, మొక్తాల అంజయ్య, బండ కృష్ణయ్య, నాగిల్ల అశోక్, తల్లోజు యాదగిరి, లక్యానాయక్, గంటి నర్సింహ్మా, చుక్క అల్లాజీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి రైతు పండుగ



## ● ప్రతి రైతు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి ● నేడు మహబూబ్‌నగర్‌లో సీఎం ప్రసంగం ● రైతులకు ప్రత్యేక ఏర్పాట్లు ● జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః ఈ పండుగ రైతులందరి పండుగ. ప్రతి రైతు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి, అని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సర పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 30, 2024న రైతు పండుగను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తోంది. రైతుల సంక్షేమానికి గడచిన ఏడాదిలో రూ. 50 వేల కోట్లకు పైగా నిధులు వెచ్చించి, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, సన్న వడ్లకు బోనస్, రైతు బీమా వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేడు మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారు. ఈ సభలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

**రైతుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు:**

రైతుల సౌకర్యార్థం ముడు చింతలపల్లి, అలియాబాద్, కీసర రైతు వేదికల వద్ద, మేడ్చల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద, ఎదులాబాద్ నుండి ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచారు. అదనంగా, మూడు చింతలపల్లి, అలియాబాద్ (షామీర్పేట), కీసర, ప్రతాప్సింగారం (ఘట్కేసర్), రాయలాపూర్ (మేడ్చల్) రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సెట్ల ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని పండుగను విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్ర కళ కోరారు.

# మేడ్చల్ జిల్లా టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా వంగేటి వెంకట్ రెడ్డి ఎన్నిక



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,29): మేడ్చల్ జిల్లా టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా యాద్గార్పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వంగేటి వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. 52 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సొసైటీ ఎన్నికలు శుక్రవారం తెలంగాణ కో-ఆపరేటివ్ సొసైటీ నిబంధనల ప్రకారం నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఛైర్మన్‌తో పాటు ఇతర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. వంగేటి వెంకట్ రెడ్డి (పీఆర్టీయుటీఎస్) డైరెక్టర్‌గా ఎన్నికవడంతో పీఆర్టీయుటీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు.

# సహకార సంఘంలో అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే అవమానిస్తారా..

## చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి తీరుపై ఆ సంఘ డైరెక్టర్ ధర్మారెడ్డి ఆగ్రహం

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 29): ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిలదీసిన తన పట్ల సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి దురుసుగా ప్రవర్తించారని ఆ సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార సంఘ సమావేశంలో ఓ డైరెక్టర్ గా హాజరైన తన పట్ల చైర్మన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతూ అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘానికి చెందిన షెడ్డును డిఫెన్స్ అకాడమీకి నిబంధనలకు విరుద్ధంగా అగ్రిమెంట్ చేయడం, కుటుంబ సభ్యులను ఉద్యోగంలోకి తీసుకోవడంపై, వేతనాల విషయంలో చైర్మన్ ను ప్రశ్నించగా సమాధానం చెప్పాల్సిన ఆయన బెదిరింపులకు పాల్పడ్డాడని, రిజిస్టర్ లో సంతకం చేయకుండా తనను అక్కడి నుండి పంపారని ఆరోపించారు. సంఘంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నత అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసిన కనీస చర్యలు తీసుకోలేదని వాపోయారు.



**చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి వివరణ**

సంఘంలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్న తన పట్ల డైరెక్టర్ ధర్మారెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. డిఫెన్స్ అకాడమీ అగ్రిమెంట్ వ్యవహారంపై తప్పుగా ప్రస్తావించడం సరికాదని పదేళ్ల అగ్రిమెంట్‌లో ఐదేళ్లు అగ్రిమెంట్ అనంతరం మరో ఐదేళ్లు మ్యూచువల్ అండర్ స్టాండ్ కింద అగ్రిమెంట్ చేయడం జరిగిందని, దీనిలో ఏదైనా పొరపాటు జరిగితే సరి చేయిస్తానని తెలిపారు. సహకార సంఘం గత పాలకవర్గం హాయంలోనే నియామకాలు జరిగాయని ఒక్క నియామకం చేపట్టలేదని తెలిపారు.

# రైతు పండగకి తరలిన కీసర మండల రైతులు




కీసర,మేజర్ న్యూస్:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర క్లస్టర్ నుండి పెద్ద ఎత్తున రైతులు "ఆకుపచ్చ తెలంగాణ రైతుల కలల పండుగ" కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల నర్సింగ్ యాదవ్, వైస్ చైర్మన్ విటల్ నాయక్, డైరెక్టర్లు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, బత్తుల వేణుగోపాల్, అల్లం పూర్ణ యాదవ్, కీసర మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత వంటి ప్రముఖులు మద్దతు తెలిపారు.కీసర మండల రైతులు మచ్చాని జంగయ్య యాదవ్, పొలాగోని దయానంద్ గౌడ్, కందాడి రఘుపతి రెడ్డి, మల్లేష్ యాదవ్, లక్ష్మయ్య యాదవ్, నల్ల శివారెడ్డి, నల్ల రాంరెడ్డి, ఎన్. బిక్షపతి, ఎం. పోచయ్యతో పాటు మహిళా రైతులు దాసరి లచ్చాలు, చిలుక లక్ష్మి, మంత్రాల సుశీల తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ అనుభవాలు పంచుకోవడంతో పాటు వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావం రైతుల జీవితాలను ఎలా మార్చిందో వారు వివరించారు. ఈ పథకాల ద్వారా సాగు విస్తీర్ణం పెరిగి, పంటల దిగుబడిలో విశేషమైన పురోగతి సాధ్యమైంది.

# మేడ్చల్ జిల్లాలో ఆహార విషపూరిత ఘటనల నివారణకు

# రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః జిల్లాలో ఆహార విషపూరిత సంఘటనల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి తన ఛాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తెలంగాణ ప్రభుత్వ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రీవెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్, మరియు ఫుడ్ (హెల్త్) అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఆదేశాల ప్రకారం జరిగింది. ఈ సమావేశంలో భారత ఆహార భద్రతా మరియు ప్రమాణాల సంస్థ ప్రతిపాదించిన ఫుడ్ సేఫ్టీ ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థ అమలుపై చర్చించారు. రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు ద్వారా ఆహార విషపూరిత సంఘటనలపై వేగంగా స్పందించడమే కాకుండా, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించారు.

రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు:విజయేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ (టీమ్ లీడర్),టి. రఘునాథ స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,జగనాథం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్,డాక్టర్. సునీత, డీసీహెచ్ఎస్, జిల్లా ఆసుపత్రి,విజయకుమారి, జిల్లా విద్యాధికారి,రజనీ కాంత్, గురుకుల కమిషనర్,వినోద్ కుమార్, సామాజిక సంక్షేమ ప్రతినిధి,డాక్టర్. మల్లీశ్వరి, ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారుల మధ్య సమన్వయం పెంచి, వ్యూహాలను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. ఆహార విషపూరిత సంఘటనలను సమర్థవంతంగా నివారించడం ద్వారా ప్రజల ఆరోగ్యం రక్షణకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉంది అని ఆయన తెలిపారు.

# మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణ చేపట్టాలి: బాల ప్రసాద్




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 29):

కృత్రిమ మేధస్సుతో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలని టెక్నికల్ అడ్వైజరీ సర్వీసెస్ టెక్నాలజీ అండ్ సాఫ్ట్‌వేర్ బిజినెస్ గ్రూప్ చీఫ్ ఇన్నోవేషన్ గ్లోబల్ హెడ్ బాల ప్రసాద్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి కొండాపూర్ సంస్కృతి విద్యా సంస్థల ఆవరణలో శుక్రవారం కృత్రిమ మేధస్సుపై సంస్కృతి జాతీయ సదస్సును శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏఐ, ఇంటర్నేట్ ఆఫ్ థింగ్స్ విద్యార్థులకు వివరించారు. ఆన్లైన్ ద్వారా ప్రముఖ నిపుణులు డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ తిరువీధుల గోపి కృష్ణలు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అంతకు ముందు సంస్కృతి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లాడి రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి సదస్సుతో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. ఈ సదస్సులో 250 మంది ప్రతినిధులు తమ పరిశోధన పత్రాలను ప్రదర్శించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రొఫెసర్ షేక్ అసిన్ బాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. జానకి రాములు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా శ్రావణ్ కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శివకేశవ రెడ్డి, హెచఓడిలు, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన గోనె మహేందర్ రెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 29):ఉమ్మడి శామీర్ పేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోనె మహేందర్ రెడ్డి శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని, శాలువాతో సన్మానించారు.



దీక్షా దివస్ సందర్భంగా బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాల్లారెడ్డిలతో తూముకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు

**షామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 29):**

# విద్యార్థులు నిత్యం సృజనాత్మకత ప్రదర్శించాలి







శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : శంషాబాద్ మండల పరిధిలోని ఓయాసిస్ పాఠశాలలో 52వ జిల్లా స్థాయి పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన, 12వ ఇన్స్పైయిర్ ప్రాజెక్టుల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందమహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఏవీఎన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డీఈవో సుశీంద్రరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 400 పాఠశాలలకు చెందిన వెయ్యి మంది విద్యార్థులు తమ వ్జిన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ శిబిరం రెండు రోజుల పాటు జరుగనున్నాయని తెలిపారు.

విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి, వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన మహేందర్ రెడ్డి. వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులలో సృజనాత్మక శక్తిని, స్ఫూర్తిని పెంపొందిస్తుంది. ప్రయోగ పద్ధతిని విద్యార్థులు అలవర్చుకొని మేధావులుగా ఎదగాలి  మహేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు నూతన సృజనాత్మకత కోసం నిరంతరం తమ ఉపాధ్యాయులతో చర్చించాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో భారతదేశం గర్వించదగ్గ మేధావులుగా భవిష్యత్తులో భారతదేశం గర్వించదగ్గ మేధావులుగా తయారు కావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు.

# డిసెంబర్ 1న మెగా జాబ్‌మేళ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 29): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడలో గల స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటనలో పేర్కొంది. డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ జాబ్‌మేళాలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం హోటల్ మేనేజ్‌మెంట్, ఆటోమేటివ్, ఎలక్ట్రికల్, హెల్త్‌కేర్ రంగాలలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాల కల్పనకై జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పదవ తరగతి నుండి డిగ్రీ,  డిప్లమా ఒకేషనల్ కోర్సులు ఏవైనా పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు వయసు గల అభ్యర్థులు బయోడేటా ఫారంతో పాటు ఆధార్‌కార్డు, నాలుగు ఫొటోలు, 10వ తరగతి మెమో జిరాక్స్, ఇంటర్ లేదా డిగ్రీ మెమో జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 8341884851 లేదా 8019799710 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానించిన ఏబీవీపి నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 29) : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకోని మండల కేంద్రంలో ఈ నెల 27, 28 తారీకులలో ఏబీవీపి మండల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రోడోత్సవాలకు సహకరించిన తలకొండపల్లి మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్‌ను గురువారం ఏబీవీపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ విధ్యార్థులలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ఏర్పాటు చేసే క్రీడా ఉత్సవాలకు తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి నగర కార్యదర్శి యంగి రాజు, నాయకులు కట్టు మల్ల విజయ్‌కుమార్, ఇస్లావత్ వెంకటేష్, పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా తెలంగాణ ప్రభుత్వం

## మార్కెట్‌లో రైతు పండుగ పై ప్రత్యేక సమావేశం నిర్వాహించిన చైర్మన్ మధుసూదన్ రెడ్డి




అబ్దుల్లాపూర్ మెట్,మేజర్ న్యూస్,(నవంబర్ 29): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్వర్యంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాటసింగారం పరిధిలోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు పండుగ గురించి పాలకవర్గం సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు రుణమాఫీ చేసి రైతుల కళ్లలో  సంతోషం ని చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. మిగతా రైతులకు కూడ ఈ నెల 30 న రుణమాఫీ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వరి దిగుబడిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని రైతులు పండించిన సన్నాలకు రూ 500 రూపాయలు బోనస్ ఇచ్చిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రైతులంతా సంబరాల్లో ఉన్నారని అన్నారు. కొహెడ ప్రాంతంలో దాదాపు 2000 కోట్ల రూపాయలతో మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ల సహకారంతో సమీకృత మార్కెట్ నిర్మాణం ప్రతి పథనలు తుది దశ లో ఉన్నాయని, త్వరలో శంకుస్థాపన ఉంటుదని అన్నారు. సంక్రాంతి లోపు ఎకరానికి 7500 చొప్పున రెండు పంటలకు కలిపి 15000 అందిస్తామని అన్నారు. రైతుల పట్ల ఇంత ప్రేమ చూపించి రైతును రాజు చేస్తూంటే ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో రైతులకు ఎటువంటి రుణమాఫీ చేయకుండా రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతును మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది అన్నారు. నవంబర్ 30 శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు సదస్సులో లక్షలాది రైతులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ప్రతి రైతుకు బరోసాగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు%ౌ%నవరాజ్%ౌ%గోవర్ధన్  రెడ్డి..వెంకట్ గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# నేడు బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకోనున్న కామారెడ్డి ఎమ్మెల్యే

- స్వామి వారిని దర్శించుకోనున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్
- జిల్లా అద్యక్షుడు బొక్క నర్సింహ రెడ్డి
- బీజేపీ మండల అద్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్ వెల్లడి
- పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : మండల పరిధిలోని ఆరుట్ల శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని నేడు దర్శించుకోవడానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, భువనగిరి పార్లమెంటు మాజీ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, జిల్లా అద్యక్షుడు బొక్క నర్సింహ రెడ్డి రానున్నట్లు బీజేపీ మండల అద్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని ఉదయం 10 గంటలకు దర్శించుకొని,  ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, కావునా పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా  చీర్యాల పాఠశాలలో ప్రతిభా పరీక్షలు



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,29):తెలంగాణ గణిత ఫోరమ్, మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కీసర మండలం చీర్యాల ప్రభుత్వ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థుల గణిత సామర్థ్యాలను వెలికి తీయడం, గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఈ పరీక్షలు నిర్వహించాయి. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిల్లో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పరీక్షలు ఈ సంవత్సరం కూడా శుక్రవారం రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు మేడ్చల్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో ఉన్న వారికి మెడల్స్ మరియు సర్టిఫికెట్‌లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి ఇందిర, గౌరవ అధ్యక్షుడు గోవింద్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు. గణిత సామర్థ్యాల పెంపొందన కోసం ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విశేష ఆసక్తి కలిగిస్తున్నాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే సమ్మెకు దిగుతాం

## ★ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా కోశాధికారి సరిత

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని, చెల్లించని యెడల వంట బంధు పెట్టి సమ్మెకు దిగుతామని ఆ యూనియన్ జిల్లా కోశాధికారి చింతకింది సరిత హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. శుక్రవారం రెండో రోజు ఎంఈవో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు 10నెలల బిల్లులు, ఐదు నెలల వేతనాలు రావాలని ఆమె తెలిపారు. నెలల తరబడి బిల్లులు రాకపోయిన కార్మికులు అప్పులు చేసి వంట చేసి పెడుతున్నామని అన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోతే ఎలా వంట చేసి పెట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల వాళ్లతో వేదింపులు బరించలేకపోతున్నామన్నారు. అప్పుల వాళ్ల వేదింపులు, మరో వైపు కుటుంబం గడవని పరిస్థితిలో ఉన్నామని దీంతో ఆత్మహత్యలే శరణ్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న బిల్లులు, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రంగమ్మ, రాజమ్మ, లక్ష్మీ, పద్మ, జంగమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత మార్గంలో తెలంగాణ సాధించిన గాంధీ కెసిఆర్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ - వారం రోజులపాటు కేసీఆర్ దీక్ష దివస్ ఉత్సవాలు -10 ఏళ్ల కేసీఆర్ అభివృద్ధిని యాడాదులు కాంగ్రెస్ పార్టీ నాశనం చేసింది





శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : తెలంగాణ ఉద్యమం 2009లో కేసీఆర్ నిరాహార దీక్ష తెలంగాణ ఒచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న ఉత్కంఠ ఉధ్యమం తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తున్నట్టు ప్రకటించడంతో తెలంగాణ ప్రాంతంలో సంబురాలు జరుపుకున్నారు. ఇదే ఉధ్యమ స్ఫూర్తితో... శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ జండా జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆవిష్కరించి దీక్షాదివస్ కార్యక్రమం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగిన నవంబర్ 29 న బీఆర్ఎస్ దీక్షా దివస్‌గా పాటిస్తోంది. గత 14 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇక నేటితో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు 15 ఏళ్ళు పూర్తి అయిన నేపథ్యంలో... నేడు దీక్షా దివస్‌ను టిఆర్ఎస్ పెద్ద ఎత్తున జరుపున్న క్రమంలో శంషాబాద్ లో జరుగుతున్న ఈ దీక్షా దివస్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు మాజీ హెూంమంత్రి మహముద్అలీ, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, సుధీర్ రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనల కేసీఆర్ మరో అభినవ గాంధీలా శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రం సాధించింది చూపించి తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన పరిపాలన అందించి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం అందించిన మహా నాయకుడని కొనియాడారు. పదేళ్ల కేసీఆర్ పరిపాలన జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ ఏడాదిలో సర్వనాశనం చేసిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు టిఆర్ఎస్ పరిపాలనలో జరిగిన టిఆర్ఎస్ పరిపాలనలో జరిగిన మంచిని చెబుతూ ప్రజల్ని జాగృతం చేయాలని పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలోనే కేసీఆర్ దీక్ష దివాస్ సందర్భంగా పది రోజులు ప్రజల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు పది రోజులు ప్రజల్లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిసెంబర్ ఒకటో తారీకు రోజు పండ్ల పంపిణీ కార్యక్రమం, రెండవ తారీకు కళాకారులతో ధూమ్ ధామ్ కార్యక్రమం నిర్వహించాలి, అమరవీరుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించాలి, 4వ తారీఖు రోజు విద్యార్థులతో సమావేశాలు నిర్వహించాలని ఐదో తారీకు రక్తదాన శిబిరాలు నిర్వహించాలి, ఆరో తారీకు అన్నదాన కార్యక్రమాలు, ఏడవ తారీకు బైక్ ర్యాలీ నిర్వహించాలని టిఆర్ఎస్ పార్టీ సీనులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో హెూం మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమ వీరులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి స్టేషన్లకు తరలిస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి హాని జరగకుండా ప్రభుత్వపరంగా మేము ఉద్యమం స్ఫూర్తిని తగిలించామని అన్నారు. పోరాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని హామీ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పాలనలో అధోగతి పాలవుతుందని అధోగతి పాలవుతుందని విమర్శించారు కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో తీసుకెళ్తూ దీక్ష దివస్ కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ హెూంమంత్రి మైముద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, సుధీర్ రెడ్డి, జైపాల్ యాదవ్, రాజేంద్రనగర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, ముఖిత్, శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మశ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, కౌన్సిలర్ కొనముల భారతమ్మ తదితర బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్ పేట్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన చైర్ పర్సన్ పండుగుల జయ శ్రీ రాజు







అబ్దుల్లాపూర్ మెట్,మేజర్ న్యూస్,(నవంబర్ 29): పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డ్ లో వివిధ పార్క్ స్థలాల్లో వార్డ్ ప్రజల సౌకర్యార్థం 40 లక్షల రూపాయలతో మినీ ఫంక్షన్ హాల్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, స్థానిక కౌన్సిలర్ దండెం కృష్ణా రెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చామా సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్స్ సిద్దెంకి కృష్ణా రెడ్డి, పసుల రాజేందర్ ,బొర్ర అనురాధ సురేష్,కో ఆప్షన్ మెంబర్ కలీమ్ ,మున్సిపల్ కమీషనర్, డీ ఈ, కాలనీ వాసులు పాల్గొన్నారు.


## మహబూబ్ నగర్ రైతు సదస్సు విజయవంతం చేయండి - శ్రీనివాస్



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 29) రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ లో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న రైతు సదస్సు పండుగ కార్యక్రమానికి యాచారం రైతు మిత్రులంతా పాల్గొనాలని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రైతులను కోరారు. ఈ ఏడు ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు అధిక నిధులు కేటాయించి, రైతుకు భరోసా ఇచ్చిందని, రైతు రుణమాఫీతో ప్రతి నియోజకవర్గంలో 30 వేల మంది రైతులకు లబ్ది చేకూరిందని తె లిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజల మేలు కోరుతుందని అన్నారు. మహబూబ్ నగర్ రైతు సదస్సు కు బస్సులు కేటాయించినట్లు, రైతులు అందరు బస్లో సదస్సుకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మనిషికి సామాజిక సేవా దృక్పథం ఉండాలి : సినీనటులు సోనుసూద్

### పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా కందకల్ల సిద్దు రెడ్డి







శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : మనిషికి సామాజిక సేవా దృక్పథం ఉండాలని ప్రముఖ సినీ నటులు సోను సూద్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల్లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం శంషాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కందకండ్ల సిద్దు రెడ్డి తన స్వచ్ఛంద సంస్థ ద్వారా పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పాఠశాలను ప్రముఖ సినీ నటుడు సోనుసూద్ సందర్శించాడు. కస్తూర్బా గాంధీ పాఠశాలకు రంగులు 42 బాత్రూం లు ఆటస్థలం మంచినీటి కోసం వాటర్ ఫిల్టర్ లైబ్రరీకి సంబంధించిన పుస్తకాలు తదితర పనులను కందకండ్ల సిద్దు రెడ్డి పూర్తి చేసిన నేపథ్యంలో విద్యార్థులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ నటులు మాట్లాడుతూ... మానవుడికి తన జీవితంలో సామాజిక సేవా దృక్పథం ఉండాలని సూచించారు. ఈ పాఠశాలలో సిద్దు రెడ్డి చేసిన పనులను చూసి ప్రశంసించారు దేశంలో ఇలాంటి సేవా దృక్పథం ఉన్నవారు అందరూ ఉంటే భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన కొనియాడారు. ఇలాంటి సేవ దృక్పథం ఉన్న సిద్ది రెడ్డి ఇలాంటి వారు ఉండడం మీలాంటి విద్యార్థులకు అదృష్టం అని కొనియాడారు. ఆయన మీకు అందిస్తున్న చేయూతను అందిపుచ్చుకొని భవిష్యత్తులో బాగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి మీరు కూడా ఇలాంటి సేవా దృక్పథంతో పని చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కందకల సిద్ధి రెడ్డి మాట్లాడుతూ నా చిన్నతనంలో ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే కష్టపడి పైకి వచ్చాను అందుకు నా కన్నతల్లి స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఆమె మార్గదర్శకంలోనే శంషాబాద్ మండలంలోని పాఠశాలలను అడాప్ట్ చేసుకొని మౌలిక సదుపాయాలు కల్పన కోసం నా వంతు కృషి చేస్తున్నానని అన్నారు అందులో భాగంగానే ఈ కస్తూర్బా గాంధీ పాఠశాలకు అవసరమందు మౌలిక సదుపాయాలను నా సంస్థ ద్వారా నేను చేకూరుస్తానని విద్యార్థులకు మాటిచ్చారు ఇకముందు కూడా ఎలాంటి అవసరం ఉన్నా మీ సిద్దు అన్న మీకు అందుబాటులో ఉంటాడని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా మీ సిద్దిరెడ్డి మీకు అన్నలా పని చేస్తానని విద్యార్థులకు భరోసానిచ్చారు.

## హలో మాల చలో పేరడ్ గ్రౌండ్ డిసెంబర్ 1



యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 29): డిసెంబర్ 1 హైదరాబాద్ పేరడ్ గ్రౌండ్ లో మాల సింహ గర్జన కార్యక్రమానికి మాలలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని, తమ గోస ప్రభుత్వాలకు వినిపించాలని శుక్రవారం నందివనపర్తి జై భీమ్ ఎడ్యుకేటెడ్ యాత్ సభ్యులు సూర్య న్యూస్ తో మాట్లాడారు. సింహ గర్జనకు మాలలు తరలి రావాలని, వర్గీకరణ వ్యతిరేక పోరాటం లో పలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. తమ గర్జన సింహ గర్జన గా వినిపించాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. వర్గీకరణ అములు అయితే మాల లు ఏ విధంగా నష్ట పోతారు, నష్ట పోకుండా మాలలు చేయాల్సిన పని, భవిష్యత్తు కోసం చేయాల్సిన ప్రణాళికలు సభలో చర్చకు వస్తాయని, మాల మేధావులు అన్ని వివరనలు చేస్తారని, అందరు సభకు తప్పకుండ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యాత్ సభ్యులు పాల్గొన్నారు.

# పాలమాకుల వైన్ షాప్‌లో దొంగల బీభత్సం



శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 29) : శంషాబాద్ మండల పరిధి పాలమాకుల గ్రామం వద్దగల ఎస్వీపి లక్ష్మీ నరసింహ వైన్స్ లో అర్ధరాత్రి దోపిడి దొంగలు బీభత్సం సృష్టించారు. వైన్ లోకి చొరబడిన దొంగలు నగదు, మద్యం బాటిల్ ఎత్తుకెళ్లారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం రంగంలోకి దింపి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నేరస్తులను త్వరలోనే పట్టుకుంటామని త్వరలో నిందితులను అరెస్టు చేస్తామని పోలీసులు అన్నారు.

### బండ్లగూడ జాగిర్‌లోని వాంటేజ్ మాల్‌లో మ్యాక్స్ ఫ్యాషన్ 36వ స్టోర్ ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ తమ 36వ స్టోర్ హైదరాబాద్ బండ్లగూడ జాగిర్ లోని వాంటేజ్ మాల్‌లో ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఇది 75వ స్టోర్‌గా పేరుగాంచింది. సువిశాలమైన విస్తీర్ణంగల ఈ నూతన మ్యాక్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది.